18 వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప
సోమవారం 14 ఏప్రిల్ 2025 : పేజీలు 8

అనుమానస్పద స్థితిలో

# యువకుడు మృతి

**హత్యగా భావిస్తున్న పోలీసులు**

**మృతదేహాన్ని పరిశీలించిన డిఎస్పీ**



వేంపల్లె, మేజర్‌న్యూస్: వేంపల్లె మండలంలోని నందిపల్లె గ్రామ సమీపంలో కమలాపురం నియోజకవర్గంలోని వల్లూరు మండలం పైడి కాలువ పంచాయతీ పరిధిలోని సీతోరుపల్లె గ్రామానికి చెందిన పంగా రామయ్య (21)అనే యవకుడు అనుమానస్పదలో మృతి చెందారు. ఆదివారం తెల్లవారుజామున ఈ ఘటన చోటుచేసు కుంది. వల్లూరు మండలంకు మిగతా 2పేజీలో

అక్రమ గేటు వసూల్ చేస్తున్నవారిపై

# చర్యలు తీసుకోవాలి

**దౌర్జన్యం చేస్తూ కొట్టడాని అరికట్టాలి**

**ఐకమత్యంతోనే సమస్యలు పరిష్కరించుకుందాం**

**రాష్ట్ర లారీ అసోషియోషన్ ప్రసిడెంట్, సెక్రటరీ**




**పులివెందుల, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా లారీల యజమానుల, డ్రైవర్లనుంచి అక్రమ మసూల్లు చేసే వారిపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర లారీ అసోషియోషన్ ప్రసిడెంట్ మహరధి, సెక్రటరీ చలపతిరావులు, అన్నారు. ఆదివారం పట్టణంలోని కదిరి రోడ్డులో ఉన్న విజయ్ ఫంక్షన్ హాల్ నందు ఆదివారం బి.వి.ఎస్.ఆర్ ట్రాన్స్‌పోర్ట్ అధినేత బి.వి.ఎస్.ఆర్ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో లారీ యజమానులు, డ్రైవర్లు, క్లీనర్లుతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు మాటాల్డుతూ గత వారం రోజుల క్రితం పులివెందుల పట్టణంలోని లారీ గేటు విషయంపై లారీ డ్రైవర్ను గేటు వసూల్ చేసే వారు దౌర్జన్యం చేసి కొట్టడం జరిగింది అన్నారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డి.ఎస్.పి మురళి మరియు అర్బన్ సిఐ, మున్సిపల్ అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. నమత అసోషియోషన్ సహకరాంతో బి.వి.ఎస్.ఆర్ ట్రాన్స్ పోర్టు ఆద్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ మిగతా 2పేజీలో





పుత్తా..
పుత్తా నరసింహా రెడ్డి
పేరు కాదు.. బ్రాండ్!
ఒక నమ్మకం.. ఒక ధైర్యం.. ఒక భరోసా..
వ్యక్తిత్వానికి, గాంభీర్యానికి, దృఢత్వానికి నిలువెత్తు నిదర్శనం.

ఆయన అభిమానులు గుండెలోతుల్లో నుంచి చెప్పే మాటలివి..

నిగర్వి.. అందరివాడు.. అభివృద్ధికాంక్షకుడు..
చెరగని చిరునవ్వు.. ఆప్యాయంగా పలకరించి అక్కున చేర్చుకునే వ్యక్తిత్వం..

కమలాపురం ప్రజల పట్ల తనకున్న అంకితభావాన్ని అడుగడుగునా చాటుకుంటూ అడుగులు వేస్తున్న ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి గురించి నియోజకవర్గంలో వినిపించే ప్రజాభిమాన పలుకులివి.

నాయకత్వం అంటే సింహాసనం కాదు.. ప్రజాసేవకు సదా అవకాశం. నాయకుడంటే కిరీటం కాదు.. ప్రజాసేవకుడు అని గుర్తెరిగి దైనందిన జీవితంలో ప్రజాసంబంధాలు కొనసాగిస్తూ వారితో ఆత్మీయాను బంధాలను ఏర్పరచుకున్నారు తండ్రీ తనయులిద్దరు.

## అభివృద్ధి.. నిబద్ధత.. @ పుత్తా!

*..its a brand*

కమలాపురం అభివృద్ధే లక్ష్యంగా అడుగులు సాగు.. పారిశ్రామిక రంగాలకు పెద్దపీట

సీఎం బాబు, మంత్రి నారా లోకేష్ దృష్టికి

అసెంబ్లీలోనూ సమస్యలపై నిత్యగళం

పది నెలల కాలంలోనే నిరూపించుకుంటున్న ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి

కార్యకర్తలకు అండగా ముందుంటున్న సీనియర్ నేత పుత్తా నరసింహారెడ్డి

నిత్యం రైతులు, ప్రజలతో మమేకం

క్షేత్రస్థాయిలో టీడీపీ బలోపెతమే లక్ష్యం

(కడప బ్యూరో - మేజర్ న్యూస్)

**అనుభవం, ఆలోచన ఒకరిది..**
**అవగాహన, ఆచరణ మరొకరిది..**

దీర్ఘకాలిక సమస్యల పరిష్కారమే అజెండాగా ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డిలు దూసుకుపోతున్నారు. తద్వారా కమలాపురం నియోజక వర్గం అభివృద్ధిలో పరుగులు పెడుతోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ సహకారంతో నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో సమగ్రాభివృద్ధి చేయాలని సంకల్పించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది నెలల కాలంలోనే తామేమిటో నిరూపించుకుంటున్నారు. కక్షలుకార్పణ్యాల సాకుతో అభివృద్ధికి దూరమైన కమలాపురంలో మిగతా 2పేజీలో

బంగారు దుకాణంలో

# చోరీ..



ఖాజీపేట, మేజర్‌న్యూస్ : ఖాజీపేటలో దొంగల స్వైరవిహారం కొనసాగుతోంది. గత కొద్దికాలంగా ఖాజీపేటలో వరుస దొంగతనాలతో దొంగలు పోలీసులకు సవాల్ విసురుతున్నారు. తాజాగా ఖాజీపేట పట్టణ నడిబొడ్డున బస్టాండ్ సమీపంలో పంచాయితీ కాంప్లెక్ సందులో ఉన్న వివిస్ జ్యువలరీ షాపు నందు దొంగలు చోరీకి మిగతా 2పేజీలో

## ఎస్బీఐ బ్యాంకులో చోరికి విఫలయత్నం

4లో

టీటీడీ గోమరణాలపై

## అసత్య ప్రచారం

8లో

టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి

## బద్వేల్ పట్టణంలో ఫుట్ పెట్రోలింగ్ చేపట్టిన సిఐ రాజగోపాల్, ఎస్ఐ సత్యనారాయణ

8లో

# అభివృద్ధి నిబద్ధత... పుత్తా..!

(మొదటి పేజీ తరువాయి)

ప్రధానంగా నీటిపారుదల రంగాన్ని బలోపేతం చేయడంతోనే నియోజక వర్గ సర్వతోముఖాభివృద్ధికి బాటలు వేయవచ్చని భావించి ఆదిశగా చర్యలు తీసుకుంటున్నారు. నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరు ఇవ్వాలన్నదే లక్ష్యంగా భావించిన ఆ తండ్రీ, తనయుడు భగీరథయత్నం చేస్తున్నారు. పెన్నా, పాపాఘ్ని వంటి నదులు నియోజక వర్గ నడిబొడ్డున పారుతున్నా.. వందల కోట్లు ఖర్చు చేసి నిర్మించిన సర్వరాయ సాగర్ ప్రాజెక్టు, జీఎన్ఎస్ఎస్ వరద కాలువ.. పదుల సంఖ్యలో చెరువులు కనిపిస్తున్నా ఎకరా ఆయకట్టుకు కూడా ఉపయోగం లేకుండా పోయింది.

సాగు చేసిన పంటలు కళ్ళ ముందే నిలువునా ఎండిపోతున్నా ఏమి చేయలేని నిస్సహాయ స్థితిని నియోజకవర్గ రైతాంగం అనుభవించింది. ఈ నేపథ్యంలో తాము గెలిచి అధికారంలోకి వస్తే సాగునీటికి మొదటి ప్రాధాన్యత ఇస్తామని సీనియర్ నాయకులు పుత్తా నరసింహారెడ్డి, ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి ఎన్నికల ప్రచార సమయంలో హామీ ఇచ్చారు. నాడు ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు తండ్రి, తనయుడు రంగంలోకి దిగారు. సాగునీటి సమస్యలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా అడుగులు వేస్తున్నారు. గాలేరు నగరి– సుజల స్రవంతి కాలువ ద్వారా వచ్చే నీటిని వినియోగించుకుని వీరపునాయనిపల్లి, కమలాపురం, వల్లూరు, పెండ్లిమర్రి మండలాల రైతులకు నిర్దిష్టమైన ప్రణాళికతో సాగునీరు అందించారు.

వీరపునాయనిపల్లి మండలం అడవిచెర్లో పల్లె సమీపంలోని గాలేరు నగిరి – సుజల స్రవంతి కాలువలో ప్రవహించే నీటిని బుసిరెడ్డిపల్లె, పోచంరెడ్డి పల్లె, వీరపునాయునిపల్లె, అనిమెల గ్రామాల మీదుగా మొగమూరు వాగులోకి వదిలితే సంఘామేశ్వర ఆలయం వద్ద పాపఘ్ని నది లోకి చేరి పెండ్లిమర్రి, కమలాపురం, వల్లూరు మండలంలోని చెరువులకు నీరు చేరింది. నీటిని వంకల ద్వారా పంపేందుకు చేపట్టిన కాల్వ పనులను పుత్తా నరసింహా రెడ్డి, పుత్తా చైతన్య రెడ్డి దగ్గరుండి పూర్తి చేయించారు. మొదట అడవిచెర్లోపల్లె, పాయసంపల్లెల చెరువులను నింపడంతో పాటు చెక్ డ్యాంలల్లో నీరు చేరింది. అదేవిధంగా నాలుగు మండలాల్లోని 40 గ్రామాలకు తాగునీరందించేందుకు అవకాశం కలిగింది. దీంతో రైతాంగంలో ఆనందం కనిపిస్తోంది.

మరోవైపు సర్వరాయ ప్రాజెక్ట్ రిజర్వాయర్ పూర్తి సామర్థ్యం 3.06 టీఎంసీలు. 25 వేల ఎకరాల ఆయకట్టు ఉన్నప్పటికీ.. ఒక ఎకరాకు కూడా సాగునీరు అందించలేని దుస్థితి. గత ప్రభుత్వం ఆయకట్టు కాలువలు తవ్వకుండా నిర్లక్ష్యం చేస్తూ వచ్చింది. రివిట్మెంట్, కట్టపనులు నాశిరకంగా జరిగినందున అనేక చోట్ల నీరు పెద్దస్థాయిలో లీక్ అవుతోంది. గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి సర్వరాయసాగర్ ప్రాజెక్టు ఒక మచ్చుతునకగా మిగిలింది. ఈ విషయాన్ని ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి తన మొదటి అసెంబ్లీ సమావేశాల్లోనే ప్రస్తావించారు. సీఎం చంద్రబాబు, నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తోనూ ఎమ్మెల్యే ప్రత్యేకంగా సమావేశమై చర్చించారు. భూ సేకరణ పూర్తి చేసి కాలువలు తవ్వకాన్ని, ప్రాజెక్టు లీకేజ్ మరమ్మత్తు పనులను పూర్తిచేయాలని ఎమ్మెల్యే కోరారు.

సర్వరాయ సాగర్ నుంచి 25 వేల ఎకరాల ఆయకట్టుకు నీరు ఇవ్వాలనే సంకల్పంతో వారు ప్రయత్నిస్తున్నారు. అదే స్థాయిలో పారిశ్రామికాభివృద్ధిపై తండ్రి తనయులు ఫోకస్ పెంచారు. అందులో భాగంగా ఎంతో కీలకమైన కొప్పర్తి ఇండస్ట్రియల్ హబ్‌ను సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌ల సారధ్యంలో పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు పుత్తా చైతన్య తీవ్రంగా కృషి చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ చొరవతో 2,596 ఎకరాల్లో ఏర్పాటు కానున్న ఈ హబ్ కోసం రూ.2,137 కోట్ల వ్యయం చేయడంతో పాటు రూ.8,860 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్రమంత్రి అశ్వనీ వైష్ణవ్ ఇప్పటికే ప్రకటించారు. దీనికి సంబంధించి కొప్పర్తిని నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కు బదలాయించారు. ఆ మేరకు అవసరమైన రూ. 872.07 కోట్ల నిధులను కేంద్రం విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా రిజిస్ట్రేషన్ ప్రక్రియకు అవసరమైన రూ. 65.40 కోట్ల పన్ను మినహాయింపు ఇస్తూ ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు స్మార్ట్ సిటీగా కొప్పర్తికి చోటు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలకు కూడా కేంద్రం ఆమోదం తెలిపింది. తద్వారా 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు స్మార్ట్ సిటీ అభివృద్ధి కోసం రూ.1000 కోట్ల నిధులు విడుదల కానున్నాయి. ఇటీవల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ దావోస్ లో పర్యటించిన సందర్భంగా కూడా కొప్పర్తిలో సంస్థలు ఏర్పాటు చేసేందుకు ఒప్పందం జరిగినట్లు తెలుస్తోంది. దీనిపై కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి స్పందిస్తూ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దీంతో పాటు నియోజక వర్గంలోని కీలక సమస్యలపై ఎమ్మెల్యే చైతన్యరెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. అర్ధాంతరంగా ఆగిపోయిన కడప – కమలాపురం బ్రిడ్జి నిర్మాణ పనులు ఎమ్మెల్యే చైతన్య కృషి వల్ల తిరిగి మొదలయ్యాయి. అటవీ శాఖ అనుమతులు కూడా లభించినట్లు తెలుస్తోంది. ఇక కమలాపురంలోని రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జికి అనుమతి లభించినా అనేక కారణాలతో జాప్యం జరుగుతూ వచ్చింది. దీంతో ఎమ్మెల్యే ఈ బ్రిడ్జి పనులు ప్రారంభించేందుకు ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి చేస్తున్నారు. ఇక నియోజక వర్గంలోని అన్ని గ్రామాల్లో రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ వంటి మౌళిక వసతుల కోసం ప్రభుత్వం నుంచి అధికస్థాయిలో నిధులు తేగలిగారు. ప్రతి మండలానికి రూ.2 కోట్లతో రోడ్లు, 15వ ఆర్థిక సంఘం నిధులతో మౌళిక వసతుల పనులు వేగంగా సాగుతున్నాయి.

రైతులకు ఏ కష్టం వచ్చినా తామున్నామని భరోసా ఇస్తూ తీవ్ర వర్షాభావంతో ఎండినపంటలు, వర్షాలతో దెబ్బతిన్న పొలాలను పరిశీలించడం, అధికారులను వెంటపెట్టుకుని నేరుగా రైతులు, ప్రజలతో చర్చిస్తూ పుత్తా చైతన్యరెడ్డి ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అడుగులేస్తున్నారని చెప్పవచ్చు. ఇలా నియోజక వర్గంపై పది నెలల కాలంలో ఎమ్మెల్యే పుత్తా చైతన్య సీఎం చంద్రబాబు, మంత్రి నారాలోకేష్ సహకారంతో తనదైన ముద్ర వేసుకోగలిగారు. తానిచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా అడుగులేస్తున్నారు. అధికారిక కార్యక్రమాలను ఎమ్మెల్యే హొదాలో పుత్తా చైతన్యరెడ్డి ముందుండి నడిస్తుండగా, మరోవైపు కార్యకర్తలకు తలలో నాలుకలా వ్యవహరిస్తూ పార్టీ నేతలకు, శ్రేణులకు నిత్యం అందుబాటులో ఉంటూ క్షేత్రస్థాయిలో పార్టీ మరింత బలోపేతం చేసేందుకు పుత్తా నరసింహారెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమనే చెప్పాలి.

# అనుమానస్పద స్థితిలో యువకుడు మృతి

(మొదటి పేజీ తరువాయి)



చెందిన పంగావీరయ్య కుమారుడు పంగా రామయ్య కూలి పనులు చేసుకొనే వాడు. అయితే నందిపల్లి గ్రామ సమీపంలో కాలిన గాయాలతో రామకృష్ణారెడ్డి అరటి తోట వద్ద పడి ఉండడంతో అరటి తోట వద్దకు పనికి వెళ్లిన లక్ష్మీ దేవి చూసి స్థానికులకు, పోలీసులకు సమాచారం ఇవ్వడంతో కొన ఊపిరితో ఉన్న రామయ్యను వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం కోసం రిమ్స్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. ఈమేరకు పులివెందుల డిఎస్పీ మురళి నాయక్, సిఐలు నర్సింహులు, చాంద్ బాషాలు ఘటన స్థలాన్ని పరిశీలించారు. అలాగే మృతుని తల్లిదండ్రులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పులివెందుల డిఎస్పీ మురళి నాయక్ విలేకరులతో మాట్లాడుతూ వేంపల్లె మండలంలోని నందిపల్లె సమీపంలో రామకృష్ణారెడ్డి అరటి తోట వద్దకు పొలం పనులు చేసేందుకు లక్ష్మీదేవి వెళ్లడం జరిగిందని చెప్పారు. అరటి తోట వద్ద కొన ఊపిరితో శరీరం కాలి పొయి దాహం దాహం అంటూ కేకలు వేస్తున్న రామయ్య అనే యవకున్ని చూసి పొలం పనులకు వెళ్లిన లక్ష్మి దేవి గమనించి రైతు రామకృష్ణారెడ్డికి సమాచారం ఇవ్వడంతో రామకృష్ణారెడ్డితో పాటు నందిపల్లెకు కొందరు ప్రజలు అక్కడికి వెళ్లి చూసి ఎవరూ నవ్వు అని విచారించగా ముందు నీళ్లు ఇవ్వండి నేను మాట్లాడుతానని చెప్పినట్లు తెలిపారు. అలాగే నీళ్లు త్రాగి మా నాన్న పేరు వీరయ్య అని చెప్పి ఫోన్ నెంబర్ ఇచ్చినట్లు చెప్పారు. రైతు పోలీసులకు, మృతుని తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన పోలీసులు వెళ్లి తీవ్రంగా శరీరం కాలి ఉన్న రామయ్యను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని చెప్పారు.ఘటన స్థలం వద్దకు వెళ్లి పరిశీలించగా నందిపల్లె వద్ద రామయ్యపై పెట్రోల్ కాని కిరోసిన్ వేసి కాల్చిన ఘటన కనపడలేదని చెప్పారు. వేరే ప్రాంతంలో రామయ్యను కిరోసిన్ గాని, పెట్రోలు గాని వేసి కాల్చి రాత్రి సమయంలో నందిపల్లె ప్రాంతానికి తీసుకొని వచ్చి పడేసినట్లు ఉందన్నారు. విచారణలో ఎక్కడ కాల్చారో తెలుతుందని చెప్పారు. మృతునికి ఉన్న అలవాట్లు, స్నేహితుల గురించి తల్లిదండ్రులతో చర్చిస్తామని చెప్పారు. రామయ్యది హత్య కేసు గానే భావిస్తున్నట్లు చెప్పారు. మృతుడు రామయ్యనే శరీరానికి నిప్పు పెట్టుకొంటే అనవాలు ఉండేవని అవి లేవన్నారు. అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తామని తెలిపారు. వల్లూరు మండలంలో సీతోలుపల్లె నుండి విఎన్ పల్లెలో ఉన్న అక్క ఇంటికి వెళ్లుతున్నాను భోజనానికి అని ఇంటిలో చెప్పి వెళ్లినట్లు తెలిసిందని చెప్పారు. సీతోలుపల్లె నుండి విఎన్ పల్లెకు వెళ్లలేదని చెప్పారు. తమ్ముడు కోసం అక్క కూడ తల్లిదండ్రులు ఫోన్ చేసినట్లు చెప్పారు. అన్ని కోణంలో దర్యాప్తు చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొంటామని చెప్పారు.

# అక్రమ గేటు వసూల్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)



ఐకమత్యంతోనే మనసమ్యలను పరిష్కరించుకుందామన్నారు. ఐకమత్యంగా ఉంటే ఏదైనా సాదించవచ్చున్నారు. లారీ డ్రైవర్లు నుంచి కానీ యజమానుల నుంచి కానీ ఎటువంటి పన్నులు వసూల్ చేయకూడదనే సుప్రీం కోర్టు ఆదేశాలు కూడా ఉన్నాయన్నారు. అందువల్ల లారీ యజమానులు, డ్రైవర్లు, క్లీనర్లు అందరు కలిసి మెలసి తమ సమస్యలకోసం పొరాటాలు చేయాలని పిలుపినిచ్చారు. కార్యక్రమంలో బీవిఎస్సార్ ట్రాన్స్ పోర్టు అధినేత సుబ్బారెడ్డి, మధుసుధన్రెడ్డి, వర్కింగ్ ప్రిసిడెంట్ సర్దార్ ఉసేన్, ఆలిండియా కాంగ్రెస్ ప్రసిడెంట్ ఈశ్వరరావు, మదనపల్లె లారీ అసోషియోషన్ అధ్యక్షుడు, మాపీరా, జీలానీబాషా, ప్రతాప్,శేషగిరి. అసోషియోషన్ సభ్యులు, డ్రవర్లు, క్లీనర్లు తదితరులు పాల్గొన్నారు.

# బంగారు దుకాణంలో చోరీ..

(మొదటి పేజీ తరువాయి)



తెగబడ్డారు. ఖాజీపేట కి చెందిన షేక్ వాహిద్ అనే వ్యక్తి పంచాయతీ కాంప్లెక్స్ సందులో గత కొద్ది సంవత్సరాలుగా బంగారు దుకాణాన్ని నిర్వహిస్తున్నారు. శనివారం రాత్రి అర్ధరాత్రి సమయంలో కొందరు గుర్తుతెలియని వ్యక్తులు ముసుగులు ధరించి తాళాలు పగలగొట్టి షాపులో ప్రవేశించి, సీసీ కెమెరాలు ధ్వంసం చేసి షాపులో ఉన్న వెండి, బంగారు ఆభరణాలు దొంగలించారు. బంగారు ఆభరణాలు దాచే లాకర్ తెరిచే యత్నం చేయగా అది తెరుచుకోక పోవడంతో అందుబాటులో ఉన్న వెండి, చిన్న చిన్న బంగారు వస్తువులను దొంగలించుకుని వెళ్లారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కడప నుండి క్లూస్ టీమ్ ను రప్పించి వేలిముద్రలు, ఆధారాలు సేకరించే యత్నం చేశారు. షాపులోని సీసీ ఫుటేజ్‌లను గమనించగా చోరులు పూర్తిగా ముసుగులు ధరించి చోరీకి వచ్చారు. దీంతో దొంగలను గుర్తించటం కష్టసాధ్యంగా మారింది. షాపు ఓనర్ షాహిద్ కథనం ప్రకారము చోరీ కాబడిన సొమ్ము 5 కిలోల వెండి ఆభరణాలు మరియు 15 గ్రాముల బంగారు కాగా పోలీసులు మాత్రం నాలుగు కిలోల వెండి ఆభరణాలు 15 గ్రాముల బంగారు ఆభరణాలు చోరీ అయ్యాయని కేసు నమోదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మోహన్ తెలిపారు.

# భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం జయప్రదం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది ముఖ్య అతిథులుగా వచ్చిన జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి తవ్వ సురేష్, ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి, భగత్ సింగ్ బ్లడ్ డోనర్స్ చైర్మన్ చింతకుంట సురేంద్ర లు రక్తదాన శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, అలాగే ప్రపంచ మేధావుల్లో ఒకరు అయిన అంబేద్కర్ గారీ జయంతి సందర్భంగా ఆయనకు ప్రతి ఒక్కరు నివాళి అర్పించాలి.భారత రాజ్యాంగ ఫలాలు ప్రతి ఒక్కరికి ప్రభుత్వాలు అందించాలి. యువత ముందుకు వచ్చి రక్తం ఇవ్వాలి. ఈ మధ్యకాలంలో గర్భిణీ మహిళలు రక్తహీనతతో ఉంటున్నారు కాబట్టి ఆరోగ్యమైన యువకులు ముందుకు వచ్చి రక్తం దానం చేయాలి అని అన్నారు. రక్తం ఇవ్వడం వలన ఆరోగ్యంగా ఉంటారు అలాగే ఆపదలో ఉన్న వారిని రక్షించిన రక్త దాతలు అవుతారు. ఈ రక్తదాన శిబిరం కార్యక్రమంలో గుర్రం డేవిడ్ రాజ్, డాక్టర్ కవిత, సిఐటియు కార్యదర్శి రాఘువ. భగత్ సింగ్ బ్లడ్ డొనేట్ గ్రూప్ ఓబులేసు, అక్బర్, గౌతమ్.రక్తదాన శిబిరం సిబ్బంది ప్రసాద్ రెడ్డి, పుల్లయ్య సూరజ్, సిస్టర్ కోకిల తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ ఇంటర్‌లో ప్రతిభ చాటిన చందు



**కడప, మేజర్‌న్యూస్ :** కడప నగరంలో నారాయణ జూనియర్ కాలేజిలో చదువుతున్న కడప పట్టణం బాగ్యనగర్ కాలనీకి చెందిన గోవిందుగారి వెంకట చందు ఇంటర్ మొదటి సంవ్సరం ఎంపిపి గ్రూప్‌లో 470 మార్కులు సాధించి తన ప్రతిభ చాటుకున్నారు. వెంకట చందు తండ్రి వేణుగోపాల్ ఒక ప్రైవేటు సంస్థలో పనిచేస్తున్నాడు, తల్లి నాగలక్ష్మి గృహిణిగా ఉంటున్నదని. చందు నిరంతర కృషికి ఫలితం దక్కిందని వారి తల్లి, తండ్రులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. అలాగే నారాయణ కాలేజి సిబ్బంది కూడా చందును అభినందించారు.

## వక్ఫ్ బోర్డు జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో కడపలో భారీ ర్యాలీ



**కడప - మేజర్‌న్యూస్:** వక్ఫ్ బిల్లును రద్దు చేయాలని కోరుతూ వక్ఫ్ బోర్డు జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో కడప లో భారీ ర్యాలీ నిర్వహించారు. నభికోట నుంచి ప్రారంభమైన ర్యాలీ కడప పాత బస్టాండ్, నాగరాజు పేట, సీఎస్ఐ సర్కిల్, ఎన్టిఆర్ సర్కిల్ మీదుగా సెవెన్ రోడ్స్ సర్కిల్ వరకు కొనసాగింది. టిడిపి, జనసేన, బిజెపి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. వక్ఫ్ బోర్డు బిల్లుకు టిడిపి, జనసేన మద్దత్తు ఇవ్వడం హేయమైన చర్య అంటూ ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వం కేవలం ముస్లింలను టార్గెట్ చేస్తోంది. వక్ఫ్ బోర్డు ఆస్తులు మా ముస్లిం మైనార్టీల ఆస్తులు. వాటి కోసం వక్ఫ్ బోర్డు అమెండ్మెంట్ బిల్లును రద్దు చేసేంత వరకు పోరాటాలు చేస్తాం అంటూ ముస్లిం మైనారిటీ నేతలు స్పష్టం చేశారు. ఈ ర్యాలీలో ముస్లిం మత పెద్దలు, ముస్లిం మైనార్టీలు, ముస్లిం మహిళలు భారీగా పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక తాత్కాలిక రద్దు

### డీఆర్వో విశ్వేశ్వర నాయుడు

**కడప - మేజర్‌న్యూస్ :** ఈ నెల 14న సోమవారం డా.బి. ఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని (గ్రీవెన్సు) తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు డిఆర్వో విశ్వేశ్వర నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అయితే అర్జీదారులు జిల్లా కేంద్రానికి రాకుండానే వెబ్ సెట్ ద్వారా వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చును. అలాగే వారి యొక్క అర్జీల నమోదు, నమోదైన అర్జీల స్థితికి సంబంధించి సమాచారాన్ని తెలుసుకోవాలనుకున్నప్పుడు 1100 కి నేరుగా కాల్ చేసి తెలుసుకోవచ్చునన్నారు. ఈ సందర్భంగా డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని కూడా రద్దు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున అర్జీదారులు ఈ విషయాన్ని గమనించగలరని డిఆర్వో ఆ ప్రకటనలో తెలిపారు.

## శ్రద్ధలతో మట్టల ఆదివారం పండుగ



**కమలాపురం, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని ఉన్న చర్చిలలో ఆదివారం మట్టల పండగ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. గుడ్ ఫ్రైడేకి ముందుగా వచ్చే ఆదివారం క్రైస్తవ సోదరులు మట్టల పండుగను నిర్వహించుకున్నారు. కమలాపురంలోని ఆర్సీఎం చర్చి నందు ఫాదర్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో రామచంద్రపురం గ్రామం నుంచి ఆర్.సి.యం చర్చి వరకు సిఎస్ఐ టౌన్ చర్చి నందు రెవరెండ్ యు.సాల్ మోన్ బాబు ఆధ్వర్యంలో క్రైస్తవ సోదరులు ఈత మట్టలు చేతపట్టుకొని ఊరేగి ఊరేగింపుగా ప్రార్ధనలు చేస్తూ ఘనంగా ఈ పండుగను నిర్వహించారు. ఈత మట్టలు చేత పట్టుకొని క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో క్రీస్తు గీతాలను ఆలపిస్తూ చర్చి వద్దకు చేరుకున్నారు. సంఘం గురువులు ఫాదర్ సతీష్ కుమార్ పాస్టర్ సాల్ మోన్ బాబు క్రీస్తు బోధనలు ప్రకటించారు. ఈ మట్టల పండుగ కార్యక్రమంలో సి.ఎస్.ఐ టౌన్ చర్చి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మాని కొమ్మల (మట్టల) ఆదివారం వేడుకలు



**కలసపాడు, మేజర్‌న్యూస్ :** మండలంలోని క్రైస్తవ దేవాలయాలు చర్చిలలో క్రైస్తవులు మట్టలాది ఆదివారం కార్యక్రమాన్ని చర్చిలలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఆదివారం కలసపాడు విచారణ గురువులు రెవరెండ్ ఫాదర్ మనోహర్ అధ్వర్యంలో కలసపాడు లోని అంబేద్కర్ సర్కిల్ నుండి ఆర్.సి.యం చర్చి వరకు ప్రజలందరూ మట్టల ఆదివారం సందర్భంగా మట్టలు చేతబట్టి పురవీధుల గుండా ఆర్సీఎం చర్చి వరకు ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. మట్టల ఆదివారము యొక్క యొక్క విశిష్టత గురించి రెవరెండ్ ఫాదర్ మనోహర్ వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చర్చి గురువులు ప్రత్యేక ప్రార్ధనలు చేసి మట్టల ఆదివారం యొక్క ప్రతిష్ట గురించి వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టసి ఎం స్ స్) డైరెక్టర్ ఫాదర్ గడి కోట మనోహర్ దీవ్యబలి పూజ సమర్పించి చక్కటి వాక్య సందేశాన్ని ప్రజలకు అందించారు సందర్భంగా భక్తులకు ప్రజలు ప్రేమ విందును కలెవెల ప్రసాద్ వారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ నెంబర్లు విచారణ విశ్వాసులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ విరుద్ధమైన వక్ఫ్ బిల్లును రద్దు చేయాలి

### డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ డిమాండ్



**జమ్మలమడుగు, మేజర్‌న్యూస్:** రాజ్యాంగ విరుద్ధంగా కూటమి ప్రభుత్వం వక్ఫ్ బిల్లును తీసుకొస్తోందని, ముస్లింలను దగా చేసేందుకు కుట్ర పన్నిందని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో నడుస్తున్న ఎన్డీఏ ప్రభుత్వం ముస్లిం మైనారిటీల మధ్య అభద్రతా భావాన్ని తీసుకొచ్చి వక్ఫ్ బోర్డు ఆస్తులను స్థిరీకరించి అవినీతిని అరికట్టి ముస్లింలకు న్యాయం చేస్తానన్న కల్లబొల్లి మాటలను చెబుతున్నాడని ఆరోపించారు.దేశంలో పెద్ద ఎత్తున వక్ఫ్ బోర్డు ఆస్తులున్నాయని, అవన్నీ నిరుపయోగంగా ఉన్నాయి.. వాటిని ముస్లింలు దోచుకుంటున్నారనే అపవాదుతో దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వక్ఫ్ బోర్డు అంశంపై పార్లమెంటు సభ్యులందరూ పలు రకాలుగా కేంద్రానికి విన్నవించినా అవేమీ పట్టించుకోకుండా వక్ఫ్ బోర్డు బిల్లును పాస్ చేసుకున్నారని ఎద్దేవా చేశారు. ఆంధ్ర రాష్ట్ర సీఎం చంద్రబాబు, బీహార్ సీఎం నితీష్ కుమార్లు ఈ అంశంపై సపోర్ట్ చేయడం, వారి ఎంపీలు ఓటింగ్ వేయడం దారుణమైన అంశం అన్నారు. వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ పేరిట భూములను కార్పొరేట్లకు అప్పగించే కుట్ర జరుగుతోందని అభిప్రాయపడ్డారు.ఇప్పటికే ఈ అంశంపై ఆధ్వర్యంలో సుప్రీం కోర్డులో చాలెంజ్ పిటీషన్ వేయడం జరిగిందన్నారు. రాజ్యాంగ విరుద్ధమైన వక్ఫ్ బిల్లును అడ్డుకోకుంటే తీవ్ర ఇబ్బందులు తప్పవని, ప్రభుత్వ, ప్రజా ఆస్తులన్ని కార్పొరేట్లకు అప్పగించే కుట్ర ఈ దేశం కూటమి ప్రభుత్వం నరేంద్ర మోడీ అధ్యక్షతన జరుగుతోందని మండిపడ్డారు.

## ఆపదలో ఉన్న వ్యక్తికి మానవతా సేవా సంస్థ ఆర్థిక సాయం



**జమ్మలమడుగు మేజర్‌న్యూస్:** పేదలకు సహాయ సహకారాలు సేవా కార్యక్రమాలు చేయడంలో మానవతా సేవా సంస్థ ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందని సంస్థ అధ్యక్షులు నరసింహా రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం జమ్మలమడుగు పట్టణంలోని భాగ్యనగర్ కాలనీకి చెందిన రాజు అనే వ్యక్తికి ఓపెన్ హార్ట్ సర్జరీ చేయడం జరిగింది. ఈ వ్యక్తికి ఆపరేషన్ కోసం ఇతనుదాతల సహకారం కోరుతు మానవతా సేవాసంస్థ జమ్మలమడుగు వారిని కూడా అడగడం జరిగింది. కావున మానవతా సేవ సంస్థ నుండి రూ. 5000 మరియు దాతల నుండి రూ. 8800 లను మొత్తం రూ.13500 లు (రాజు స్నేహితులు సుబాహాన్ భార్యకు) అందజేయడం జరిగింది. అలాగే ఎవరైనా మానవతాసభ్యులు కూడా సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మానవతా సేవా సంస్థ గౌరవ సభ్యులు ధనిరెడ్డి ఓబులరెడ్డి,మస్తాన్ రెడ్డి,పి.తిరుపతయ్య,ఎస్.రామ్మోహన్ రెడ్డి, శ్రీధర్, నరసింహులు, మానవతా సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# స్నేహం విలువ గొప్పది

### పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**కడప రూరల్, మేజర్‌న్యూస్:** జీవితంలో ఎవరు ఎక్కడ పుట్టిన ఎక్కడ పెరిగిన చదువుకున్న చిన్ననాటి జ్ఞాపకాలు మధురమని మున్సిపల్ హైస్కూల్ 1990-91 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వం విద్యార్థుల సమ్మేళనంలో పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ. చిన్న నాటి జ్ఞాపకాలు మధురమని చదివిన చదువుతో ఎక్కడెక్కడో ఉద్యోగరీత్యా పనులు చేసుకున్నప్పటికీ ఏడాదికి ఒక్కసారి స్నేహితులంతా కలిసి పండుగ వాతావరణం చేసుకోవడం సంతోషంగా విషయమని అన్నారు. ఆదివారం భాకరాపేటలోని రానా తోటలో పూర్వపు విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ తాము ఏం చేస్తున్నాము తమ పిల్లలు ఏమి చదువుతున్నారు అన్న మధురాస్మితులను గుర్తు చేసుకుంటూ కార్యక్రమాన్ని ముందుకు సాగించారు. చిన్నతనంలో చదువుకునే క్రమంలో వారు చేసిన అల్లర్లను టీచర్లు కొట్టిన దెబ్బలను గుర్తు చేసుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. ఎవరు ఎంత స్థాయిలో ఎదిగిన ఒకే పోరా అనేది ఒక స్నేహితుడిని మాత్రమే అని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ పూర్వపు విద్యార్థుల సమ్మేళనంలో. అందరి ని కలిపి క్రమంలో రాజేంద్ర రాజు (ఉదయ్), రాజకీయ నాయకుడు రాణా ప్రతాప్, డాక్టర్ భాస్కర్, సుబ్బరాయుడు, నాగేంద్ర వర్మ, ప్రవీణ్, వాసు, రవి, రాజశేఖర్, ఇరగయ్య, శుభ నరసయ్య, శ్రీనివాసులు నాయుడు, సుబ్బయ్య, ప్రసాద్, గంజికుంట ప్రభాకర్, తాజుద్దీన్, గిరి, పుష్ప కుమార్, రమేష్, రాంబాబు, ఆఫ్జర్ అలీ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి మార్కులు సాధించిన విద్యార్థులు

### అభినందనలు తెలిపిన అధ్యాపకులు



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నగర పరిధిలోని ఆర్ టీవో ఆఫీస్ రిమ్స్ రోడ్డు దగ్గర ఉన్న శ్రీ చైతన్య జూనియర్ జూనియర్ కాలేజీ మొదటి సంవత్స రంలోనే అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అధ్యాపక బృందం, తల్లిదండ్రులు అభినందించా రు.ఇందులో బాగంగా ఎం పి సీ విభాగంలో 470 కి గాను 465 మార్కులు సాధించిన రాహిల్ , 463 మార్కులు సాధించిన సిద్ధిక్ , ప్రసన్న వర్ధన్ భావన, అలాగే బైపిసివి భాగంలో 440 మార్కులకు గాను 435 మార్కులు సాధించిన మహిమ జెరూస, 424 మార్కులు సాధించిన నిహారికలు రాష్ట్రస్థా యిలో అత్యుత్తమ మార్కులు సాధించారు. కాలేజీ స్థాపించిన మొదటి సంవత్సరంలోనే రాష్ట్ర స్థాయి మార్కులు సాధించినందుకు కృషిచేసిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అధ్యాపక బృందానికి చైతన్య కాలేజ్ డైరెక్టర్లు ఉస్మాశ్రీ, నాగేంద్ర కుమారులతో పాటు తిరుపతి శ్రీ చైతన్య కాలేజ్ డివిజనల్ ఏజీఎం బివి ప్రసాద్ , డీన్ కే ఎల్ జి ప్రసాద్, కాలేజీ ప్రిన్సిపల్ ప్రవీణ్, అసోసియేట్ ఏజీఎం నాగిరెడ్డి అభినందనలు తెలియజేశారు.

## విద్యార్థులకు మానవతా విలువలు, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అవసరమే

**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నేటి ఆధునిక విద్యార్థులకు మానవ విలువలు, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అవసరమే నని యోగి వేమన యూనివర్సిటీ ఉప కులపతి జయచంద్రా రెడ్డి కడప కు చెందిన చిన్మయ మిషన్ అధ్యక్షులు శ్రీ స్వామి తురియానంద సరస్వతి అన్నారు ఆదివారం స్థానిక ట్యాంక్ బండ్ వద్ద ఉన్న రెడ్డి సేవా సమితి భవనం లో ఆ సమితి అధ్యక్షుడు కుప్పి రెడ్డి నాగిరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థినిలకు మానవ విలువలా లేక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానమా అనే అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు ఇందులో విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, బహుమతులతో పాటు ప్రసంశా పత్రాలు అందజేశారు ఈ కార్యక్రమం లో డా ముద్దిక సుబ్బిరెడ్డి , వెంకట రెడ్డి, ఆనంద్ కుమార్ రెడ్డి , ఎల్ మధు సూధన్ రెడ్డి పద్మప్రియ చంద్రారెడ్డి, విద్యార్థులు కే భాను తేజ,సి శ్రీజా సి లక్ష్మి వర్షిణి,అక్ష ఖానమ్, ఆర్ చరిత, ఎం చందన తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సాగిన కమలాపురం ఉరుసు ఉత్సవం

## వేలాదిగాతరలివచ్చిన భక్తులు రసవత్తంగా బండలాగుడు పోటీలు..





**కమలాపురం, మేజర్‌న్యూస్:** కుల మతాలకు అతీతంగావేలాదిగా తరలివచ్చిన భక్తులతో కమలాపురం పెద్ద దర్గా ఉరుసు మహోత్సవం ఆదివారం జనసంద్రమైంది ఇక్కడ వెలిసి ఉన్న మహిమాన్వితమైన శ్రీ హజరత్ అబ్దుల్ గఫార్ షా ఖాద్రి,,శ్రీ హజరత్ మౌలానా మౌల్వి ఖాదర్ మొహిద్దిన్ షా ఖాద్రి, శ్రీ హజరత్ జహీరుద్దీన్ షా ఖాద్రి ఖుద్దస సిర్రహుం వార్ల ఉరుసు మహోత్సవం అంగరంగ వైభవంగా సాగింది దర్గా పీఠాధిపతి సజ్జాద్-ఏ-నషీన్ ఫైజల్ గఫార్ షా ఖాద్రి ఆధ్వర్యంలో దర్గా కన్వీనర్ ఇస్మాయిల్ పర్యవేక్షణలో గత మూడు రోజులుగా ఉరసు ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు, ప్రధాన ఉరుసు మహోత్సవంలో రాష్ట్ర నలమూలాల నుంచే కాకుండా మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాల నుంచి ముస్లిం, హిందూ భక్తులు వేలాదిగా తరలివచ్చారు, భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతున్న ఈ దర్గాకు కుల మతాలకు అతీతంగా స్వామి వార్ల మజార్లపై పూల చాదర్ లు సమర్పించి చక్కరను చదివింపులు చేశారు, పీఠాధిపతి మహమ్మద్ సైజుల్ గఫర్ షా ఖాద్రిని భక్తులు గౌరవపూర్వకంగా కలిసి ఆశీర్వాదం పొందారు, ఈ దర్గా ఉరుసు మహోత్సవంలో రంగులరాట్నాలు జాయింట్ వీల్స్ బ్రేక్ డాన్స్ పిల్లలకు ఆహ్లాదాన్ని పంచాయి దర్గా ఆవరణంలో ఏర్పాటు చేసిన ఖవ్వాలి పోటీలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి, ఢిల్లీకి చెందిన ఖుత్ భీ బ్రదర్స్ యూపీ కి చెందిన సర్ఫరాజు అన్వర్ సాబిరిల మధ్య వేకు జామున వరకు ఖవ్వాలి పోటీ ఉత్సాహ భరితంగా సాగింది.

**బండలాగుడు పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన ప్రొద్దుటూరు వృషభరాజములు**

స్థానిక దర్గా-ఏ గఫారియాలో జరుగుతున్న అబ్దుల్ గఫర్ షా ఖాద్రి ఉరసు మహోత్సవాలను పురస్కరించుకొని ఆదివారం రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలను నిర్వహించారు, ఈ పోటీల్లో 11 జతల ఎడ్ల కాండ్లు పాల్గొన్నాయి, ఈ పోటీల్లో కడప జిల్లా ప్రొద్దుటూరు అయోధ్య నగర్ కు చెందిన బీసి ఎస్ ఆర్ బుల్స్ అధినేత వెంకట సాయి భవిత్ రెడ్డి వృషభరాజములు ప్రథమ స్థానంలో నిలిచి రూ 50 వేలు గెలుపొందాయి, రెండవ స్థానంలో నంద్యాల జిల్లా పెద్ద కొట్టాలకు చెందిన బొరెడ్డి నారాయణరెడ్డి ఎడ్లు రూ30 వేలు మూడవ స్థానంలో కడప జిల్లా దువ్వూరు మండలం దాసరి పల్లెకు చెందినటి. అశోకు చెందిన ఎడ్లు రూ20 వేలు నాలుగవ స్థానంలో కడప జిల్లా కమలాపురం మండలం జంగం పల్లెకు చెందిన నాగ సుబ్బారెడ్డి ఎడ్లు రూ10 వేలు గెలుపొందాయి విజేతలకు దాతల సహకారంతో నగదు బహుమతులు అందించారు..



# పుష్పగిరి క్షేత్రంలో వసతులు కరువు

రచయిత బొమ్మిశెట్టి రమేష్..



**వల్లూరు, మేజర్‌న్యూస్:** అత్యంత ప్రసిద్ధి చెందిన రెండవ దక్షిణ కాశి పుష్పగిరి క్షేత్రంలో ఇక్కడికి వచ్చే భక్తులకు కనీస వసతులు లేవని రచయిత చరిత్రకారుడు మైదుకూరుకు చెందిన బొమ్మిశెట్టిరమేష్ అన్నారు, ఆదివారం మీడియాతో అయన మాట్లాడుతూ ఈ ఆలయ పవిత్ర పర్వదినాల్లో సదుర ప్రాంతాల నుంచి మహిళా భక్తులుఈ క్షేత్రానికి ఎక్కువగా వస్తూ ఉంటారు అన్నారు పుణ్యక్షేత్రం పక్కనే ఉన్న పెన్నా నదిలో స్నానాలు ఆచరించిన తర్వాత దుస్తులు మార్చుకునేందుకు సరైన వసతులు లేవన్నారు, ఇక్కడ విడిది చేసేందుకు తగిన రూములు (గదులు) లేకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు, ఇక్కడే నిరుపయోగంగా ఉన్న సత్రాలను అభివృద్ధి చేస్తే భక్తులు విడిది చేసేందుకు వీలుగా ఉంటుందన్నారు అలాగే మహిళా భక్తుల కోసం స్నానం గదులతోపాటు భక్తుల సౌకర్యార్థం మూత్రశాలలు మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలన్నారు అలాగే దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం దేవాలయ దర్శన వేళలు సూచించే బోర్డులు లేవని వాటిని వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. మహిళా భక్తుల ఇబ్బందులు గురించి పుష్పగిరి తీర్థ క్షేత్ర ధర్మ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు సట్టిభారవి, వరప్రసాద్, రాఘవేంద్ర వర్మలు పలుసార్లు అధికారులు చుట్టూ తిరిగి తెలిపిన ప్రయోజనం లేదన్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని భక్తులకు మెరుగైన వసతులు కల్పించాలని కోరారు.

# మెడికల్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

రాష్ట్ర అధ్యక్షుడు జి.అస్కార్ రావు



కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఉద్యోగుల సమస్య లు పరిష్కరిం చాలని ప్రజా ఆరోగ్య వైద్య ఉద్యోగుల సం ఘం రాష్ట్ర అధ్యక్షుడు జి అస్కార్ రావు అన్నారు.ఆదివారం కడప కాగితాల పెంటలో ఉన్న కింగ్ పంక్షన్ హాల్ లో అసోసియేషన్ వైఎస్సార్ జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహిం చారు. ఇందులో ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ 143 వ జీవో ను అమలు చేయా లని డిమాండ్ చేశారు. లేక పోతే సమ్మె ను ఉధృతం చేస్తామని హెచ్చరిం చారు.ప్రభుత్వం చర్చలకు ఆహ్వా నించక పోతే ఉద్యోగుల సత్తా ఏమిటో చూపిస్తామని చెప్పారు.ఈ సమావేశంలో అసోసియేషన్ నాయ కులు అహరోను, రసూల్, లక్ష్మీ నారాయణ, సంపత్ కుమార్, ఉద్యోగు లు, ల్యాబ్ టెక్నీషియన్లు తదితరులు పాల్గొన్నారు.

# విజిబుల్ పోలీసింగ్‌తో ప్రజల భద్రతకు భరోసా



**కడప క్రైమ్ - మేజర్‌న్యూస్ :** విజిబుల్ పోలీసింగ్ ను మరింత బలోపేతం చేయాలని జిల్లా పోలీసులకు ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో జిల్లాలో విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా పోలీసు అధికారులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. అనుమానితులను విచారించారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించారు. వాహనాల తనిఖీలు చేపట్టి రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచిస్తున్నారు. కార్ల డ్రైవర్లు సీటు బెల్టు వేసుకోవాలన్నారు. సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవింగులకు దూరంగా ఉండాలన్నారు. పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రహదారి భద్రత నియమాల ఉల్లంఘనలపై పోలీసులు చర్యలు చేపట్టారు.

# ఎస్బీఐ బ్యాంకులో చోరికి విఫలయత్నం



**చెన్నూరు మేజర్ న్యూస్:** చెన్నూరులోని ఎస్బీఐ బ్యాంక్ లో చోరీకి విఫలయత్నం జరిగింది.ఈ సంఘటన ఆదివారం సాయంత్రం ఆలస్యంగా వెలుగు చూసింది.చెన్నూరులోని ఎస్బీఐ బ్యాంకులో శనివారం రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు బ్యాంకు బయట ఉన్న సీసీ కెమెరాల వైర్లు కట్ చేసి షట్టర్ గేటుకు ఉన్న తాళాలు పగలగొట్టి దొంగతనం చేయడానికి ప్రయత్నించారు. ఆదివారం సాయంత్రం బ్యాంకు తెరిచి ఉన్నట్లు గమనించిన సిబ్బంది బ్యాంకులో చోరీ యత్నం గురించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో డిఎస్పి వెంకటేశ్వర్లు,సీఐ కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.సంఘటన స్థలాన్ని కడప డిఎస్పీ వెంకటేశ్వర్లు,చెన్నూరు సీఐ కృష్ణా రెడ్డి,ఎస్బిఐ అర్ ఎం సందర్శించి క్లూస్ టీం ఫింగర్ ప్రింట్స్ కలెక్ట్ చేసుకున్నారు.బ్యాంకులో ఉన్న క్లోజింగ్ బాలన్స్ అమౌంట్ 20000 రూపాయలు దోచుకెళ్లినట్లు సమాచారం.అంతేకాకుండా దుండగులు బ్యాంకులో ఉన్న సిసి టివి ఫుటేజ్ డివిఅర్ తీసుకెళ్లారు. అదేవిధంగా సమీపంలో ఉన్న సిసీ టీవీ ఫుటేజులను పరిశీలించి బ్యాంకులో చోరీయత్నానికి పాల్పడిన వారిని పట్టుకునే పనిలో పడ్డారు పోలీసులు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# అంకాలమ్మ తల్లికి పట్టు వస్త్రాలను అందజేసిన

కేసీ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ మాజీ అధ్యక్షుడు రెడ్డెం చంద్రశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులు



**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** కడప జిల్లా మైదుకూరు నియోజకవర్గం పరిధిలోని ఖాజీపేట పరిధిలోని దుంపలగట్టు గ్రామంలో ఆదివారం రోజున అంకాలమ్మ జాతర సందర్భంగా దుంపలగట్టు గ్రామానికి చెందిన కెసి కెనాల్ ప్రాజెక్టు కమిటీ మాజీ అధ్యక్షుడు రెడ్డెం.చంద్రశేఖర్ రెడ్డి మరియు కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు కార్యక్రమంలో భాగంగా అంకాలమ్మ తల్లి గుడికి దాతలు ప్రొద్దుటూరు కు చెందిన రాఘవరెడ్డి లక్ష 25 వేల రూపాయల వ్యయంతో వాటర్ ట్యాంకు మరియు అరుగు నిర్మించారు అదేవిధంగా దాతలు తవ్వ రామ సుబ్బారెడ్డి ఓబుల్ రెడ్డి 45 వేల రూపాయల వ్యయంతో అరుగులు నిర్మించారు అంతేకాకుండా తుమ్మల రామ సుబ్బారెడ్డి 25 వేల రూపాయల వ్యయంతో అరుగు నిర్మించారు అంతేకాకుండా ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో రేకులు మరియు ఆలయ అలంకరణ మరియు విద్యుత్ స్తంభాలు లేనిచోట స్తంభాలు వేసి వాటికి విద్యుత్ దీపాలు వారి ఆధ్వర్యంలో నిర్వహించారు.



# అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేసిన అంబేద్కర్

## నేడు అంబేద్కర్ జయంతి

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: భీంరావ్ రాంజీ అంబేద్కర్ (డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గా సుపరిచితుడు) (1891 ఏప్రిల్ 14 - 1956 డిసెంబరు 6) ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త. ఇతను అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడు. అతను స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ శిల్పి. ఇతను కొలంబియా విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్.డి., లండన్ విశ్వవిద్యాలయం నుండి డి.ఎస్.సి (డాక్టరేట్) పట్టాలను పొంది చాలా అరుదైన గౌరవాన్ని సంపాదించాడు. న్యాయ, సామాజిక, ఆర్థిక శాస్త్రాలలో పరిశోధనలు చేశాడు. మొదట్లో న్యాయవాదిగా, అధ్యాపకుడిగా, ఆర్థికవేత్తగా పనిచేశాడు. తరువాత భారతదేశ స్వాతంత్ర్యం, పత్రికల ప్రచురణ, దళితుల సామాజిక రాజకీయ హక్కులు, భారతదేశ రాజ్యాంగ వ్యవస్థాపన కోసం కృషి చేశాడు. 1956లో ఇతను బౌద్ధ మతాన్ని స్వీకరించడంతో దళితులు సామూహికంగా బౌద్ధంలోకి మత మార్పిడి చేసుకున్నారు. 1990లో భారత ప్రభుత్వం అత్యున్నత పౌర పురస్కారం భారత రత్నను ఇతనికి మరణాంతరం ప్రకటించింది. భారతదేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిన నాయకుడు. ఇతను చేసిన విశేష కృషికి ఇతని పుట్టినరోజును "అంబేద్కర్ జయంతి"గా జరుపుకుంటారు. 2012లో ది హిస్టరీ ఛానల్, రిలయన్స్ మొబైల్ భాగస్వామ్యంతో అవుట్ లుక్ మ్యాగజైన్ నిర్వహించిన ది గ్రేటెస్ట్ ఇండియన్ పోల్ లో అతను మొదటి స్థానంలో ఎంపికైయ్యాడు.

**జీవిత విశేషాలు**

భీంరావ్ రాంజీ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14 న అప్పటి సెంట్రల్ ప్రావిన్సెస్‌లో సైనిక స్థావరమైన 'మౌ' అన్న గ్రామంలో (ఇప్పటి మధ్యప్రదేశ్ లో) రాంజీ మలోజీ సాక్వాల్, భీమాబాయ్ దంపతులకు చివరి సంతానంగా (14వ) జన్మించాడు. ఇతని అసలు పేరు భీమ్ రావు రాంజీ అంబావడేకర్. అతని కుటుంబం ఆధునిక మహారాష్ట్ర లోని రత్నగిరి జిల్లాలో అంటవాడ గ్రామంలో నివసించినందున వారు మరాఠీ నేపథ్యం కలవారు. వీరి వంశీకులు మహర్ కులానికి చెందినవారు. ఇతని తండ్రి బ్రిటీష్ ఇండియన్ ఆర్మీలో సుబేదారుగా పనిచేసాడు. ఆరేళ్ళ వయసులోనే అశ్రద్ధ, అవగాహన లేకపోవడం, ఆర్థిక కష్టాల కారణంగా తల్లి చనిపోయింది. మొత్తం 13 మంది తోబుట్టువులలో తొమ్మిది మంది అకాల మృత్యువాత పడగా ఇద్దరు అక్కలు - మంజుల, తులసి, ఇద్దరు అన్నలు- బలరాం, ఆనందరావు మిగిలారు. బాల్యంలో అంబేద్కర్ సమస్య మెహర్లను అస్పృశ్యులుగా పరిగణించడం వలన అంబేద్కర్ చిన్నతంలోనే అంటరానితనాన్ని ఎదుర్కొన్నాడు. అతను వేరే పిల్లల తో కలవకుండా, మాట్లాడకుండా పాఠశాల గదిలో ఒక మూల కూర్చోబెట్టే వారు. మిగతా కులం వాళ్ళకి భిన్నంగా అస్పృశ్యులు నీళ్ళు తాగాలంటే ప్యూన్ (కార్మికుడు) వచ్చి ఇచ్చేవాడు. అతను లేకపోతే పిల్లలు నీళ్ళు తాగే అవకాశం వుండేది కాదు. ఈ దుస్థితిని అంబేద్కర్ క్లుప్తంగా - "ప్యూన్ లేదు కనుక నీళు ్ళ లేవు" అని వివరించాడు. డబ్బులు చెల్లించే స్తోమత వున్నా సేవలు అందిచేవాళ్ళు ముందుకు రాకపోవడం వలన (మంగలి మహార్లని, చాకలి వీరి బట్టలనూ ముట్టుకునేవారు కాదు) అతని సోదరులే ఇంట్లో బట్టలు ఉతకడం, జుట్టు కత్తిరించుకోవడం చేసుకునేవారు. అంబేద్కర్ తొమ్మిది సంవత్సరాల వయసులో మాసూర్ నుండి గోరేగావ్ కి ప్రయాణం చేయడానికి ఎడ్లబండి వాళ్ళు ఎవ్వరూ (అస్పృశ్యులని) ముందుకురాకపోతే, మసూర్ స్టేషన్ మాస్టర్ సహాయంతో బండివాడికి రెండింతలు కిరాయి ఇచ్చి బండివాడు వెనుక నడువగా అంబేద్కర్ సోదరులే సొంతగా బండి నడుపుకుని వెళ్లారు.



**విద్యాభ్యాసం - ఉద్యోగం - కుల వివక్ష**

బరోడా మహారాజు శాయాజీరావ్ గైక్వాడ్ ఇచ్చిన 25 రూపాయల విద్యార్థి వేతనంతో 1912లో బి.ఏ. పరీక్షల్లో ఉత్తీర్ణుడయ్యాడు. పట్టభద్రుడైన వెంటనే బరోడా సంస్థానంలో ఉద్యోగం లభించింది. కాని పైచదువులు చదవాలన్న పట్టుదల వల్ల ఉద్యోగంలో చేరలేదు. మహారాజుకు తన కోరికను తెలిపాడు. విదేశంలో చదువు పూర్తిచేసిన తరువాత బరోడా సంస్థానంలో పదేళ్ళు పనిచేసే షరతుపై 1913లో రాజాగారి ఆర్థిక సహాయం అందుకొని కొలంబియా విశ్వవిద్యాలయంలో చేరాడు. 1915లో ఎం.ఏ., 1916లో పిహెచ్‌డి. పట్టాలను పొందాడు. ఆనాటి సిద్ధాంత వ్యాసమే పదేళ్ళ తర్వాత ది ఎవల్యూషన్ ఆఫ్ ప్రొవిన్షియల్ ఫైనాన్సస్ ఇన్ ఇండియా అనే పేరుతో ప్రచురితమయ్యింది. 1917లో డాక్టర్ అంబేద్కర్ స్వదేశం వచ్చాడు. అప్పటికి అతని వయస్సు 27 ఏళ్ళు. ఒక దళితుడు అంత గొప్ప పేరు సంపాదించు కోవటం ఆనాటి అగ్ర వర్ణాలవారికి ఆశ్చర్యం కల్గించింది. మహారాజా శాయాజీరావ్ సంస్థానంలో సైనిక కార్యదర్శి అయ్యా డు. కాని కార్యాలయంలో నౌకర్లు కాగితాలు అతని బల్లపై ఎత్తివేసేవారు. కొల్హా పూర్ మహారాజు సాహూ మహరాజ్ అస్పృశ్యతా నివారణకెంతో కృషి చేస్తుం డేవాడు. మహారాజా సహాయంతో అంబేద్కర్ 'మూక నాయక్' అనే పక్షపత్రికకు సంపాదకత్వం వహించాడు. సాహు మహారాజు ఆర్థిక సహాయం చేసి అంబేద్కర్‌ని పైచదువుల కొఱకు విదేశాలకు పంపించాడు. 32 సంవత్స రాల వయసులో డా.అంబేద్కర్, బార్-అట్-లా, కొలం బియా విశ్వవిద్యా లయం నుండి పి.హెచ్.డి., లండన్ విశ్వవిద్యాలయం నుండి డి.ఎస్.సి పట్టాలను పొందాడు. కానీ కార్యాలయంలో జనులు కూడా అతనిని అస్పృశ్యుడుగా చూశారు.

**దళిత మహాసభ**

1927లో మహాద్‌లో దళిత జాతుల మహాసభ జరిగింది. మహారాష్ట్ర, గుజరాత్‌ల నుండి కొన్ని వేలమంది వచ్చారు. మహాద్ చెరువులోని నీటిని త్రాగుటకు వీలు లేకపోయినా, అంటరానివారికి ఆ చెరువులో ప్రవేశం లేకుండినది. అంబేద్కర్ నాయకత్వంలో వేలాదిమంది చెరువు నీరు స్వీకరించారు. ఈ సంఘటన మహారాష్ట్రంలో సంచలనం కలిగించింది. 1927లో అంబేద్కర్ 'బహిష్కృత భారతి' అనే మరాఠి పక్ష పత్రిక ప్రారంభించాడు. ఆ పత్రికలో ఒక వ్యాసం వ్రాస్తూ అంబేద్కర్ ఇలా అన్నాడు: 1927లో ఛత్రపతి శివాజీ త్రిశతి జయంతి ఉత్సవాలు మహారాష్ట్ర అంతటా గొప్పగా జరిగాయి. అంబేద్కర్‌ను సాదరంగా ఆహ్వానించాడు కొలాబాలోని ఉత్సవ సంఘాధ్యక్షుడైన బ్రాహ్మణుడైన బాలాయ శాస్త్రి. ఆ ఉత్సవాలలో ప్రసంగిస్తూ అంబేద్కర్ పీష్వాల సామ్రాజ్య పతనానికి ముఖ్యకారణం అస్పృశ్యతను పాటించడమే అన్నాడు.

**పరిష్కారం**

భారత జాతీయ కాంగ్రెస్ నడిపే జాతీయోద్యములో అంటరానితన నిర్మూలన కోసం గాంధీ కృషి చేస్తూ ఉంటే, ఆ కృషికి కాంగ్రెస్ సభ్యులనుండి పూర్తి స్థాయిలో మద్దతు లభించలేదనే చెప్పాలి. ఇలా కుల, అంటరానితన సమస్యకు గాంధీ సామాజిక, సాంస్కృతిక పరిష్కా రమును చూపగా అంబేద్కర్ ఈ విషయములో గాంధీతో విభేదించాడు. అంటరాని కులాలు ఆర్థికముగా బలపడనిదే, రాజకీయాధికారము పొందనిదే వారి సమస్యకు సమగ్రమైన పరిష్కారము దొరకదని అంబేద్కర్ భావించాడు.

**వ్యక్తిగత జీవితం**

అంబేద్కర్ తన 56 ఏట సారస్వత బ్రాహ్మణ కుటుంబానికి చెందిన కుమారి శారదా కబీర్‌ను పెళ్ళి చేసుకున్నాడు. మొదటి భార్య 1935లో మరణించింది.

**బౌద్ధ ధర్మ- స్వీకారం**

1956 అక్టోబరు 29 నాడు నాగపూర్ లో తలపెట్టిన బౌద్ధ ధర్మ దీక్షా సదస్సులో అంబేద్కర్, 5,00,000ల అనుచరులతో బౌద్ధ ధర్మమును స్వీకరించాడు. ముందుగా త్రిశారణం, పంచాశీల స్వీకరించి అతనితో వున్నా 5 లక్షల మందికి 22 ప్రతిజ్ఞలతో బౌద్ధ ధమ్మముని ఉపదేశించాడు. గాంధీతో అనేక విషయాలలో విభేదించినా తాను మతం మారదలచుకున్నప్పుడు మాత్రం దేశానికి చాలా తక్కువ ప్రమాదకరం అయిన దానినే ఎన్నుకుంటానని, బౌద్ధం భారతీయ సంస్కృతిలో భాగమని, ఈ దేశ చరిత్ర సంస్కృతులు, తన మార్పిడి వల్ల దెబ్బతినకుండా చూచానన్నాడు. హిందువుగా పుట్టిన అంబేద్కర్ హిందువుగా మరణించలేదు. నిరంతర కృషితో సాగిన ఆయన జీవితం ఉద్యమాలకు ఊపిరి పోసింది. ముఖ్యంగా సాంఘిక సంస్కరణలకు. అంబేద్కర్ పెక్కు గ్రంథాలు వ్రాశాడు. మహామేధావిగా, సంఘసంస్కర్తగా, న్యాయశాస్త్రవేత్తగా, కీర్తిగాంచిన డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ 1956 డిసెంబరు 6న మహాపరి నిర్వాణం చెందాడు. ఆ మహనీయునికి 'భారతరత్న' అవార్డును భారత ప్రభుత్వం ఇవ్వడం అత్యంత అభినందనీయం.

**రాజ్యాంగ పరిషత్తు, మంత్రివర్గ సభ్యుడిగా**

రాజ్యాంగ పరిషత్తు సభ్యుడిగా అంబేద్కర్ విశేష శ్రమ వహించి రాజ్యాంగం రచించటం ఆయన శేష జీవితంలో ప్రముఖమైన ఘట్టం. టి.టి కృష్ణమాచారి (కేంద్రమంత్రి) ఒకమారు రాజ్యాంగ పరిషత్తులో మాట్లాడుతూ "రాజ్యాంగ రచనా సంఘంలో నియమితులైన ఏడుగురిలో ఒకరు రాజీనామా చేశారు. మరొకరు మరణించారు. వేరొకరు అమెరికాలో ఉండిపోయారు. ఇంకొకరు రాష్ట్ర రాజకీయాలలో నిమగ్నులయ్యారు. ఉన్న ఒక్కరిద్దరు ఢిల్లీకి దూరంగా ఉన్నారు. అందువల్ల భారత రాజ్యాంగ రచనా భారమంతా డా.అంబేద్కర్ మోయవలసి వచ్చింది. రాజ్యాంగ రచన అత్యంత ప్రామాణికంగా ఉంటుందనటంలో ఏలాంటి సందేహం లేదు". అన్నాడు. కేంద్ర మంత్రి మండలిలో న్యాయశాఖ మంత్రిగా వుండి 1951 అక్టోబరులో మంత్రి పదవికి రాజీనామా చేశాడు.

## ప్రతిభావంతులకు పట్టం ... డీకే చదువుల బాబు



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: సాహిత్యం, కళారంగాల్లో ప్రతిభను కనపరుస్తున్న సాహిత్య కారులను, కళాకారులను గుర్తించి తమ సంస్థల ఆధ్వర్యంలో సత్కరించడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని చదువుల సాహిత్య కళావేదిక, బాల సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ అధ్యక్షులు డీకే చదువుల బాబు అన్నారు. ఆదివారం స్థానిక శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యుల శాఖ గ్రంథాలయంలో ఆ సంస్థల ఆధ్వర్యంలో కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత డాక్టర్ వేంపల్లి షరీఫ్ రచించిన చారల పిల్లి పుస్తక పరిచయం, నాటక రంగానికి నిరంతరం సేవలందిస్తున్న ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి, కొత్తపల్లి శీను, కంభం పాములేటిలకు నటభూషణ పురస్కార ప్రధానం, గద్వాల సోమన్న రచించిన పూల సజ్జ పుస్తకావిష్కరణ కార్యక్రమాలు జరిగాయి. సభాధ్యక్షులుగా వ్యవహరించిన డీకే చదువుల బాబు మాట్లాడుతూ ఏ రంగంలోనైనా తన జీవితాన్నంత ధారబోసి అహోరాత్రాలు శ్రమించి ప్రతిభను చాటుతున్న వారికి తగిన విధంగా గుర్తింపు లభించినప్పుడే వారి శ్రమ చరితార్థం అవుతుందని అన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన దాదా హయత్ ప్రసంగిస్తూ వేంపల్లి షరీఫ్ లాంటి యువ కథా రచయితలను ప్రోత్సాహించడం, ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి, కొత్తపల్లి శీను, కంభం పాములేటి వంటి రంగస్థల కళాకారులకు నట భూషణ బిరుదు ప్రధానం చేయడం, గద్వాల సోమన్న పూలసజ్జె పుస్తకాన్ని ఆవిష్కరణ చేయడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ముఖ్య అతిథి ప్రముఖ రచయిత దాదా హయత్ వర్తమాన మత రాజకీయాలపై వేంపల్లె షరీఫ్ తెలిపిన నిరసనే అతని కథలని సమాజంలో హింసకు పెరుగుతున్న ఆదరణ గురించి షరీఫ్ తన కథల్లో మాట్లాడారని, నిజంగానే ఇది ఆందోళన కలిగించే అంశమని ఆయన పేర్కొన్నారు. షరీఫ్ తనకు నిత్య జీవితంలో ఎదురయ్యే పాత్రలనే ఉదాహరణగా తీసుకుని వాటితోనే చాలా సున్నితమైన అంశాలను చర్చకు పెట్టారని ఆయన తెలిపారు.విశిష్ట అతిథి ఏసీ దస్తగిరి మాట్లాడుతూ నాటక రంగంలోని నిష్ణాతులైన వారికి 'నటభూషణ 'బిరుదు ప్రదానం చేసిన డీకే చదువుల బాబును అభినందించారు. ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి సాహిత్య, సాంస్కృతిక,నాటక రంగాల్లో చేసిన కృషి ప్రశంసనీయమని, అలాగే కొత్తపల్లి శీను కంభం పాములేటి కళా రంగానికి ఎనలేని సేవలు చేస్తున్నారని,అలాంటి వారి సేవలను గుర్తించి డీకే చదువుల బాబు తమ సంస్థల ద్వారా వారిని సత్కరించడం అభినందనీయమన్నారు. షరీఫ్ ఎంతో పరిణితి సాధించారని రాయలసీమ జీవితాన్ని ముస్లిం కోణం నుంచి అద్భుతంగా రాస్తున్నారని అన్నారు. పాత్రికేయులు ముహమ్మద్ బాషా నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి, కొత్తపల్లి శీను,కంభం పాములేటిలను 'నటభూషణ' బిరుదంతో,సత్కరించారు. సత్కార గ్రహీతలు స్పందిస్తూ తమకు జరిగిన సన్మానాలకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో

## శ్రద్ధలతో మట్టల ఆదివారం పండుగ



కమలాపురం మేజర్ న్యూస్ మండల పరిధిలోని ఉన్న చర్చిలలో ఆదివారం మట్టల పండగ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు గుడ్ ఫ్రైడే కి ముందుగా వచ్చే ఆదివారం క్రైస్తవ సోదరులు మట్టల పండుగను నిర్వహించుకున్నారు. కమలాపురం లోని ఆర్సీఎం చర్చి నందు ఫాదర్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో రామచంద్రపురం గ్రామం నుంచి ఆర్.సి.యం చర్చి వరకు సిఎస్ఐ టౌన్ చర్చి నందు రెవరెండ్ యు.సాల్ మోన్ బాబు ఆధ్వర్యంలో క్రైస్తవ సోదరులు ఈత మట్టలు చేతపట్టుకొని ఊరేగి ఊరేగింపుగా ప్రార్థనలు చేస్తూ ఘనంగా ఈ పండుగను నిర్వహించారు. ఈత మట్టలు చేత పట్టుకొని క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో క్రీస్తు గీతాలను ఆలపిస్తూ చర్చి వద్దకు చేరుకున్నారు. సంఘం గురువులు ఫాదర్ సతీష్ కుమార్ పాస్టర్ సాల్ మోన్ బాబు క్రీస్తు బోధనలు ప్రకటించారు. ఈ మట్టల పండుగ కార్యక్రమంలో సి.ఎస్. ఐ టౌన్ చర్చి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్ పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత

జమ్మలమడుగు మేజర్ న్యూస్: జమ్మలమడుగు మండలం గూడెంచెరువు గ్రామంలోని కేజీబీవీ నందు చదువుతున్న ఇంటర్మీడియట్ విద్యార్థులు ఎంపీహెచుడబ్ల్యూ కోర్స్ రెండవ సంవత్సరం నందు 24 మందికి 24 మంది విద్యార్థులు 100 శాతం ఉత్తీర్నులు అయినట్లు ప్రిన్సిపాల్ ప్రణీత తెలియచేసారు. మొదటి సంవత్సరం నందు 26 మందికి 25 మంది విద్యార్థులు 96శాతం ఉత్తీర్నులు అయినట్లు తెలిపారు. మొదటి సంవత్సరం విద్యార్థి ఎం. నాగతేజశ్వరి 481/500 మార్కులు సాధించినట్లు తెలిపారు. రెండవ సంవత్సరం విద్యార్థి సి. సాయి దిల్షాద్ 948/1000 మార్కులు సాధించినట్లు తెలిపారు.

# జాతీయ సమైక్యత శంఖారావం సమావేశం

## పులివెందుల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మూలం రెడ్డి ద్రవకుమార్ రెడ్డి



పులివెందుల మేజర్న్యూస్ జాతీయ కాంగ్రెస్ మైనార్టీ సెల్ జాతీయ అధ్యక్షులు జనాబ్ ఇమ్రాన్ ప్రతాప్ ముఖ్యఅతిథిగా విజయవాడ లో జరిగిన జాతీయ సమైక్యత శంఖారావం సమావేశానికి స్థానిక ఏపీసీసీ ముఖ్య నాయకులు తులసి రెడ్డి,మస్తాన్వలి , మైనారిటీ ఏపీసిసి రాష్ట్ర చైర్మన్ దాదా గాంధీతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో ఇమ్రాన్ ప్రతాప్ మాట్లాడుతూ ప్రస్తుత కేంద్ర ప్రభు త్వం బిజెపి ఆధ్వర్యంలో నడుస్తున్న ఎన్డీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన మైనార్టీల కు స్వేచ్ఛ లేకుండా మైనార్టీలను దేశవ్యాప్తంగా అనగ తొక్కుతూ ఈ దేశంలో మైనార్టీలు జీవించాలా వద్దా అనే ఒక ముఖ్య ఉద్దేశంతోనే బిజెపి ఆర్ఎస్ఎస్ మిలిత ప్రభుత్వం నడుస్తుందని ఆల్ ఇండియా మైనార్టీ చైర్మన్ ఇమ్రాన్ ప్రతాప్ దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా మైనార్టీ చైర్మన్ ని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మూలం రెడ్డి ద్రవకుమార్ రెడ్డి, మైనార్టీ సెల్ ఏపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమల్ భాషతో కలిసి ఆల్ ఇండియా మైనార్టీ చైర్మన్ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చంతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో మైనారిటీల సంక్షేమం మైనారిటీల అభివృద్ధికి తీసుకున్నటువంటి కార్యక్రమాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆవులం బిస్తున్న నిర్ణయాలపై ద్రువకుమార్ రెడ్డితో సుదీర్ఘంగా చర్చించారు. దేశ ప్రజలందరూ సంక్షేమంగా ఉండాలంటే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ రావాలని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రావాలని అలానే దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో కూడా కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పడితే తప్ప ఈ దేశ ప్రజలకి రక్షణ ఉండదని ధ్రువ కుమార్ రెడ్డి తెలియ జేశారు.

# దేవస్థానం భూములు కౌలుకు వేలం

## 17న పుణ్యక్షేత్రమైన వెల్లాలలో వేలంపాట

రాజుపాళెం,మేజర్ న్యూస్: ప్రసిద్ధిగాంచిన వెల్లాల శ్రీ చెన్నకేశవ సంజీవరాయ శ్రీ భీమలింగేశ్వర స్వామి ఆలయాలకు సంబంధించి భూములను కౌలుకుఈనెల 17న గురువారం బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కె.వి. రమణ తెలిపారు. హిందూ దేవాదాయ ధర్మాదాయ శాఖ చట్టం నియమనిబంధనల మేరకు ఈ వేలంపాట నిర్వహిస్తామన్నారు నంద్యా ల జిల్లా చాగలమర్రి మండలం రాజోలి గ్రామ పొలంలో12 ఎకరాలు జమ్మల మడుగు మండలం ఎస్. ఉప్పలపాడు గ్రామ పొలం 2.89 ఎకరాలు పెద్దమడియం మండలం మేడిదిన్నె గ్రామపొలం5.27 ఎకరాలు రాజుపాళెం మండలం వెల్లాల గ్రామ పొలం60.23 ఎకరాల భూమిని మూడు ఏళ్ల పాటు కౌలుకు ఇస్తామన్నారు ప్రతి పాటదారుడు ఆధార్ కార్డు జిరాక్స్ తో రూ 5000 వేలు ధరావత్తు చెల్లించి వేలంలో పాల్గొనాలన్నారు హెచ్చు పాటదారుడు మునుగుత్త చెల్లించాలన్నారు వేలంపాటలో కౌలుకు భూములు రావి పాటదారని ధరావత్తు వాపసు ఇస్తామన్నారుఅదే రోజు స్వామివారికి భక్తులు సమర్పించిన పెసర బేడలతో కూడిన బియ్యం, సోనా మసూరి బియ్యం, బెల్లం, శనగలు, పెసర బేడలు పంచలు, పెద్ద పంచలు, అమ్మవారికి సమర్పించిన, చీరలు బహిరంగ వేలంపాట నిర్వహిస్తామన్నారు ఈ వేలం పాటలో పాటదారు రూ 1000 దరావత్తు చెల్లించాలన్నారు వేలం ముగిసిన వెంటనే హెచ్చు పాటాదారుడు చెల్లించవలసిన మొత్తాన్ని అందించి వస్తువులు తీసుకువెళ్లాలన్నారు

# ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్

## పులివెందుల అర్బన్ సిఐ చాంద్ బాషా

పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల పట్టణంలోని ఆటో డ్రైవర్లకు ఆదివారం సిఐ చాంద్ భాషా ఆధ్వర్యంలో డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహిస్తూ సత్ప్రవర్తనతో కలిగి ఉండాలని ప్యాసింజర్ల పట్ల మర్యాదగా నడుచుకోవాలని, ఆటోలకు సంబంధించిన పత్రాలను డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని ఆటో డ్రైవర్లకు పులివెందుల అర్బన్ సీఐ చాంద్ భాషా కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైవర్లు మద్యం సేవించి నడపరాదని ప్యాసింజర్ల పట్ల పద్ధతిగా మాట్లాడి వారి వారి గమ్య స్థానాలు చేర్చే విధంగా సత్ప్రవర్తనగా కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని సూచనలు సలహాలు డ్రైవర్లకు అందించారు ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు






# చలివేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా శ్రీనివాసులు

కడప సిటీ మేజర్ న్యూస్ జమాతే ఇస్లాం హింద్ సంఘ సేవ ఆధ్వర్యంలో ఆదివారం కడప నగరంలోని ఏడు రోడ్లు సర్కిల్ దగ్గర ఉన్న జనతా మెడికల్ స్టోర్స్ ఎదురుగా చలివేంద్రాన్ని జిల్లా ఎన్జీవో అసోసియేషన్ అధ్యక్షులు బి శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో చలివేంద్రాన్ని ప్రారంభించడం మరియు ప్రజలు రద్దీగా ఉన్న చోట చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం ఎంతో అభినందించదగ్గ విషయం అన్నారు. జమాతే ఇస్లామి హింద్ కడప శాఖ వారి ఆధ్వర్యంలో గత 15 సంవత్సరాల నుండి ఇటువంటి గొప్ప పుణ్య కార్యక్రమం చేయడం హర్షణీయమన్నారు. స్వచ్ఛంద సేవా సంస్థలు వేసవిని దృష్టిలో పెట్టుకొని చలివేంద్రాలు ఏర్పాటు చేయడం చాలా పుణ్యకార్యం అని ఆయన తెలిపారు .ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీ జిఓ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి డి రవికుమార్, జమాతే ఇస్లామీ హింద్ కడప శాఖ అధ్యక్షుడు ఎస్ ఖాదర్ వలీ, సంస్థ సభ్యులు రియాజ్ భాష, జాకీర్ హుస్సేన్, అబ్దుల్లా, అబ్దుల్ రహీం, మభాష, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో మట్టల ఆదివారం

## - ప్రజలు శాంతి సమాధానంతో జీవించాలి ...- పాస్టర్ పి.మహేష్



కడప సిటీ మేజర్ న్యూస్ కడప నగరం 48 డివి జన్ కృపా కాలనీ నందు చర్చిలో న్యూ నేటివ్ కృపా మినిస్ట్రీస్ అధ్యక్షులు పాస్టర్ పి.మహేష్, సిస్టర్ శాంతమ్మ ఆధ్వర్యంలో ప్రజల క్షేమార్థం ప్రార్థనలు చేస్తూ ప్రత్యేకంగా మట్టల ఆదివారాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దైవజనులు పి.మహేష్ మాట్లాడుతూ యేసు క్రీస్తు మరణానికి ముందు ఓలీవ కొండ దగ్గర నున్న యెరూష లేము కు ప్రవేశిస్తున్న సమయంలో అక్కడి ప్రజలు దారి పొడవునా బట్టలను పరస్తూ కర్జూర మట్టలతో జయము.. జయము అంటూ యేసు క్రీస్తుకు స్వాగతం పలికార న్నారు. ఆయన ఈ లోకంలో జన్మించి దినత్వాన్ని కనబరచారని, ప్రముఖ్యంగా మనమందరం పరిశుద్ధ గ్రంథాన్ని చేత పట్టి జీవ వాక్యాన్ని అనుసరించి ప్రతి ఒక్కరూ క్రీస్తు బోధనలు పాటించాలని కోరారు. ప్రజలంతా శాంతి సమాధానాలతో ఆధ్యాత్మిక జీవితం అవలంభిం చాలని బోధించారు. ఆ మేరకు విశ్వాసులు పెద్ద ఎత్తున కృపా కాలనీ చర్చిలో పాల్గొని యేసు ప్రభువు చల్లని దీవెనలు పొందుకునేందుకు విజయానికి నిదర్శనంగా కర్జూరపు మట్టలు, పరిశుద్ధ గ్రంథమును చేత పట్టి ప్రభువుకి మహిమ కలుగును గాక అని కీర్తనలు ఆలపించారు. కార్యక్రమంలో పి.రవితేజ, శాంతిరాజు, కిరణ్, రోజా, శిరీష, రామంజీనమ్మ, సుగుణమ్మ, రమణమ్మ, మీనా అనేక మంది భక్తులు పాల్గొని ప్రజలందరూ క్షేమంగా ఉండాలని, సకాలంలో వర్షాలు కురవాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.



# మైదుకూరు రోడ్డు అంబేద్కర్ విగ్రహం వద్ద శుభ్రం చేయించాలి

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: మైదుకూరు రోడ్డు అంబేద్కర్ విగ్రహం వద్ద శుభ్రం చేయించాలని రాష్ట్ర మాల మహానాడు నేషనల్ ప్రెసిడెంట్ రామోజీ ఇమ్మానియేల్ కోరారు. ఆదివారం ఆయన ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున ను పత్రికాముఖంగా కోరారు. పట్టణంలోని మైదుకూరు రోడ్డు లోని అంబేద్కర్ విగ్రహం వద్ద అపరిశుభ్రంగా ఉన్న దని, వెంటనే అక్కడ శుభ్రం చేయించాలని కోరారు. నేడు అంబేద్కర్ 135వ జన్మది నాన్ని జరుపుకొనుటకు చాలామంది అక్కడి వస్తారని, కాబట్టి అక్కడ శుభ్రం చేయించాలని కోరారు.

# మానవత సంస్థకు భవన నిర్మాణానికి కృషి చేస్తా

## మానవతా సంస్థ సేవలు అభినందనీయం ... ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి

పులివెందుల పట్టణంలో మానవత స్వచ్ఛంద సేవ సంస్థ వారు నిర్వహించిన ఆత్మీయ సహకారం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి చైర్మన్ వరప్రసాద్ నర్రెడ్డి శివ ప్రకాష్ రెడ్డి, మానవత డైరెక్టర్ ఏవి గోపాల్ రెడ్డి పాల్గొని డైరీను ఆవిష్కరించడం జరిగింది. మానవత సేవా స్వచ్ఛంద సంస్థ వారికి పులివెందులలో సొంత స్థలం మంజూరుకు ప్రభుత్వం నుండి అనుమ తులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని సొంత భవనం నిర్మాణానికి తన వంతు సహాయంగా నిధులు అందిస్తానని హామీ ఇవ్వడం జరి గింది. కార్యక్రమంలో భాగంగా పులివెందుల మానవత స్వచ్ఛంద సంస్థ డైరెక్టరీ ఆవిష్కరణ మహొత్సవ కార్యక్రమ సమా వేశము పెన్షనర్ల భవనము నందు మానవత డైరెక్టర్ ఏవి గోపాల్ రెడ్డి అధ్యక్ష తన నిర్వహించడమైనది. ముఖ్య అతిథులుగా అతిథులు సమాజానికి మానవతా సంస్థ చేపట్టిన సేవలను కొనియాడుతూ ఎమ్మెల్సీ రామ గోపాల్ అతిథులు మానవత సంస్థ భవన నిర్మాణమునకు పెన్షనర్ల భవన నిర్మాణమునకు ప్రభుత్వ స్థలమును మంజూరు చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. మునిసిపల్ చైర్మన్ భవన నిర్మాణమునకు సహకరిస్తానని హామీ ఇచ్చారు. శివప్రకాశ్ రెడ్డి భవన నిర్మాణమునకు




ఆర్థిక సహాయము చేస్తానని హామీ ఇచ్చారు. మానవత చైర్మన్ శ్రీ డివి కొండారెడ్డి సంస్థ భవన నిర్మాణమునకు స్థలము మంజూరు చేయించే ఎమ్మెల్సీని, భవన నిర్మాణ పనులకు అనుమతులు మంజూరు చేయించే మునిసిపల్ చైర్మన్ ని ,నిర్మాణము నకు ఆర్థిక సహాయము చేసే ఎన్ శివప్రకాశ్ రెడ్డిని అభినందించడం జరిగింది. కార్యక్రమంలో మానవత డైరెక్టర్లు ,డైరెక్టర్లు ,అడ్వైజర్స్ , శాశ్వత సభ్యులు , విశిష్ట దాతలు, మానవత సభ్యులు పాల్గొని సభను దిగ్విజయము చేశారు.

# మృత్యువును జయించిన సజీవుడు యేసుక్రీస్తు

## ఘనంగా ఈస్టర్ పండుగ



దువ్వూరు, మేజర్ న్యూస్ : మండలంలో ఈస్టర్ పండుగను ఘనంగా నిర్వహిం చారు. మండల కేంద్రమైన దువ్వూరుతో పాటు గుడిపాడు, చల్లబ సాయపల్లె, చిన్న సింగన పల్లె, నీలాపురం, కాన గూడూరు, ఏకోపల్లె, చింతకుంట, నెలటూరు, జిల్లెల్ల, మాచనపల్లె తదితర గ్రామాలలో ఘనంగా ఈస్టర్ పండుగను ఆదివారం జరుపుకున్నారు. మట్టల ఆదివారం సందర్భంగా దువ్వూరు సిఎస్ఐ చర్చి నందు పాస్టర్ రెవ టి. అర్నిష్ రాజ్ ఆధ్వర్యంలో సంఘస్తు లు హొసన్నా జయం జయం అంటూ యేసు క్రీస్తు ను ఘన పరిచడం జరిగింది. ఈ సందర్భంగా పాస్టర్ అర్నిష్ రాజ్ మాట్లాడుతూ మానవ చరిత్ర లో మృత్యువును సజీవుడై తిరిగి లేచిన మహోన్నతుడు మహనీయుడు క్రీస్తు ప్రభువు తప్ప వేరొకరు లేరని సందేశాన్నిస్తున్న ఫాస్టర్ ఆయన స్పష్టం చేశారు.ఇదే విషయాన్ని ఆయన ఒకానొక సందర్భంలో ఆయన దేహాన్ని ఉద్దేశించి ఈ దేవాలయాన్ని పడగొట్టుడి నేను తిరిగి మూడు రోజులలో నిర్మించెదను అని చెప్పిన విధంగా, మరణించిన తర్వాత ఆయన శిష్యులు గాని ఎవరైనా తీసుకెళ్తారేమో నన్న అనుమానంతో కట్టుదిట్టమైన బందోబస్తు భద్రత సిబ్బం దులతో అన్ని జాగ్రత్తలు తీసుకొని ఆయనను భూస్థాపితం చేశారని, ఆయన చెప్పిన గడియ వచ్చు సమయానికి బిగ్గరవైన శబ్దాలతో మిరమిట్లగొలిపే కాంతులతో సమాధిని పెకలించి ఆయన సజీవుడుగా పునరుత్థాను డయ్యాడన్నారు. క్రీస్తు ప్రభువును నమ్మిన ప్రతివారు కూడా మృత్యుంజయు లేనని వారందరూ ఒకనాడు వారి సమాధుల నుండి వారు సజీవులు గా లేస్తారన్నారు. క్రీస్తు పునరుత్థాన పండుగ సందర్భంగా ఈస్టర్ కేకును కట్ చేసి, విశ్వాసులు అందరికీ ఈస్టర్ గుడ్లను కేకులను పంచిపెట్టారు. విశ్వాసులందరూ అమితమైన ఆనం దంతో ఈస్టర్ శుభాకాంక్షలు తెలుపుకొనచు ఒకరినొకరు ఆలింగనం చేసుకున్నారు

# ఘనంగా మట్టల ఆదివారం వేడుకలు

కలసపాడు మేజర్ న్యూస్ కలసపాడు మండల కేంద్రమైన కలసపాడులో సగిలేరు నది ఒడ్డున ఉన్న ఎస్పిజి, పరిశుద్ధ పేతురు, పరిశుద్ధ పౌలు దేవాలయములో ఘనంగా మట్టల ఆదివారం వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా డీనరీ చైర్మన్ రెవరెండ్ మద్దెల ఆనంద్ బాబు మాట్లాడుతూ గుడ్ ఫ్రైడేకు ముందున్న ఆదివారంను మట్టలాది వారం అని పిలుస్తారు. ఏసుప్రభువు యేరుషలేములో విజయోత్సవం తో ప్రవేశించిన దినం అని వివిధ రకాలుగా పిలుస్తారన్నారు. యేసు ఆయన శిష్యులు కొండ దగ్గర 'బేత్పగే' గ్రామం దగ్గరకు వచ్చారు. తన శిష్యులలో ఇద్దరిని పిలిచి అదిగో మనకు ఎదురుగా ఉన్న గ్రామానికి వెళ్ళండి అక్కడ ఒక గాడిద కట్టబడి ఉంటుంది దాని కట్లు విప్పి తోలుకుని రండి. ఎవరైనా మిమ్మల్ని ప్రశ్నిస్తే ఇది యేసుప్రభువుకు కావాలని చెప్పండి అని అన్నారు. శిష్యులు ఆ గ్రామానికి వెళ్లారు కట్ట బడి ఉన్న గాడిద కట్లు విప్పారు. అక్కడ ఉన్నవారు ఎందుకని అడి గారు ప్రభువు కావాలని జవాబు ఇచ్చారు. వారు అందుకు అంగీక రించారు. యేసు ఆ గాడిద మీద యేరూషలేము వైపు ప్రయాణం సాగించారు. ఆ దారి పొడవునా జన సమూహములు నేలపై తమ వస్త్రాలను పరుస్తున్నారు. ఆ సమయంలో యెరూషలేము వీధుల్లో ఇసుక వేసిన రాలనంత జనం ఉన్నారు. అనేకులు ఖర్జూరపు మట్టలు చేతబూని హొసన్న హొసన్నా అంటూ గీతాలను ఆలపిస్తున్నారు.



హొసన్నా అంటే జయము అని అర్థము. ఖర్జూర మట్టలు చేబూని చెట్ల కొమ్మలు దారి పొడవునా పరచి ఏసుప్రభువును స్వాగతించారు గనుక ప్రాను కొమ్ముల ఆదివారము అని పిలవడం జరిగింది. యేసు పాపం మీద, సాతాను మీద, తుదకు మరణం మీద విజయం సాధిం చనై ఉన్నాడు గనుక ఈరోజును విజయోత్సవ యేరూషలేము ప్రవేశ ఆదివారం అని బైబిల్ పండితులు పేర్కొన్నారు. మొదట గురువులు భక్తులు ఈత మట్టలు పట్టుకొని చర్చి చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అనంతరం రెవరెండ్ మద్దెల ఆనంద్ బాబు, రెవరెండ్ సింగమాల ఆశీస్ గాబ్రియేల్ బాబు భక్తులకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్వయర్ బృందం గీతాలను ఆలపించారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు, స్త్రీల మైత్రి మిత్రులు, ఇన్మన్ యూత్ మరియు భక్తులు పాల్గొన్నారు.

# ధ్యానం పట్ల అవగాహన పెంపొందించుకోవాలి



వేంపల్లె, మేజర్ న్యూస్: ధ్యానం పట్ల అవగాహన పెంపొందించు కోవాలని ధ్యాన బుద్ధా ఇ హిమాలయ యోగి బ్రహ్మశ్రీ కళాధర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక శ్రీ చైతన్య హైస్కూల్ ఆవరణంలో పౌర్ణమి ధ్యానసభ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన ఆత్మజ్ఞానం మనిషి జీవన ప్రమాణానికి మార్గదర్శకం అనే అంశంపై చాలా స్పష్టతతో హృద్యంగా బోధన ఇచ్చారు. ధ్యానం ద్వారా ఎలా మనస్సు ప్రశాంతంగా ఉండగలదో ఆత్మ విశ్వాసం పెరిగితే జీవితమే ఎలా మారుతుందో తన అనుభవంతో క్లుప్తంగా వివరించారు. ఆత్మవిశ్వాసం పెరిగితే జీవితమే ఎలా మారు తుందో తన అనుభవంతో వివరించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన ముత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా బ్రహ్మశ్రీ కళాధర్ రెడ్డి ని శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో వేంపల్లి పిరమిడ్ బృందం సభ్యులు పాల్గొన్నారు.

# లింగాల హై స్కూల్ లో 1982, 83 పూర్వ విద్యార్థుల సమ్మేళనం



లింగాల మేజర్ న్యూస్:- లింగాల మండలం లోని ఆదివారం ఎగువ లింగాల హైస్కూల్లో 1982,83, ఎస్ఎస్సి చదివిన బ్యాచ్ పూర్వ విద్యా ర్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 82,83 చదివిన 42 సంవత్సరాలు విద్యార్థులు అందరూ కలిసి హిందీ ఉపాధ్యాయుడు గంగిరెడ్డిని శాలువా కప్పి పూలమాలవేసి సన్మానం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 42 సంవత్సరాల క్రితం ఎగువ లింగాల హై స్కూల్ లో చదివిన విద్యార్థులు ఒకరికి ఒకరు ఎంతో ఆప్యా యంగా మాట్లాడుకుంటూ విద్యార్థులు ఉపాధ్యాయు లు కలిసి ఎంతో సంతోషం గా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పట్టా భూములను డికేటీ భూములని ఎమ్మెల్యే ఏ విధంగా అంటారు

## మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: పట్టా భూములను డికేటీ భూములని ఎమ్మెల్యే ఏ విధంగా అంటారని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ప్రశ్నించారు. ఆదివారం స్థానిక కొర్రపాడు రోడ్డు లో ఎర్రన్న కొట్టాల సమీపంలో రోడ్డు విస్తరణలో ఇళ్లు కోల్పోయే బాధితులు ఆయనను కలిసి విషయం తెలపగా, ఆయన ఈ విషయమై విలేఖరుల సమావేశంలో మాట్లా డుతూ పట్టాలు కలిగి చాలా సంవత్సరాలుగా అనుభవంలో వున్న వారిని ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి వారివి డికెటి భూములు అనడం తగదన్నారు. ఎర్రన్న కొట్టాల సమీపంలో చాలా వరకు పేదవారు నివసిస్తున్నారని, 2014లో టిడిపి హయాంలో అప్పటి ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు పర్యటన నేపథ్యంలో ఇక్కడ వీరికి ఎటువంటి పరిహారం అందించకుండానే రోడ్ల విస్తరణ పనులు చేయాలని చూశా రని, మళ్లీ 2016లో కూడా మళ్లీ యత్నిస్తే ఆ సమయంలో ఎమ్మెల్యే గా వున్న తాను అడ్డుకున్నానని, 2019 నుండి 2024 వైసీపీ పాలనలో రోడ్డు విస్తరణ చేసే యత్నం తమ పాలనలో చేయలేదని గుర్తు చేశారు. ప్రస్తుతం మళ్లీ కూటమి ప్రభుత్వం రాగానే ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి కొర్రపాడు రోడ్డు విస్తరణ పనులు ప్రారంభిస్తామని, కోలతల పేరుతో అధికారులు వేళా పాళ లేకుండ వీరి ఇళ్ల వద్దకు వస్తున్నారని విమర్శించారు. పట్టా భూములు కలిగిన వీరికి పరిహారం చెల్లించకుండా తొలగిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని వివరించారు. వీరికి అండగా వుండాల్సిన ఎమ్మెల్యే వారితో ఇవి డికేటీ భూములనడం తగదన్నారు. ప్రభుత్వ స్థలాలు ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోకపోగా పేదలపై ఒత్తిడి చేయడం సరి కాదన్నారు. ఇప్పటికైనా కమిషనర్, కలెక్టర్, ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వీరికి చట్టబద్ధంగా పరిహారం అందించే రోడ్డు విస్తరణ పనులు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాధితులు పాల్గొన్నారు.




# మాజీ ఎమ్మెల్యే రాచమల్లుపై చేసిన అవినీతి ఆరోపణలు ఎందుకు నిరూపించరు

## ఎంపిపి శేఖర్ యాదవ్

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: మాజీ ఎమ్మెల్యే రాచమల్లు పై చేసిన అవినీతి ఆరోపణలను టిడిపి నాయకులు ఎందుకు నిరూపించరని ఎంపిపి శేఖర్ యాదవ్ అన్నారు. ఆదివారం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కొత్తపల్లి పంచాయతీ పరిధిలో రోడ్డు విస్తరణలో జరిగిన అవినీతి గురించి మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు ప్రశ్నిస్తే సర్పంచ్ శివచంద్రారెడ్డి తమకు సమాధానం ఇవ్వకపోగా రాచమల్లు పై గత 5 సంవత్సరాలుగా చేసిన విమర్శలే చేశారని, ఈ 10 నెలల వారి హయాంలో పాలనలో రాచమల్లు అవినీతి పై విచారణ జరిపించారా, జరిపిస్తే ఆరోపణలు నిజమయ్యాయో లేదో తెలపాలన్నారు. విచారణ జరపకుండా పదేపదే బురదజల్లడం సమంజసం కాదన్నారు. ఆర్ఎస్ఆర్ అనేది రెవిన్యూ భూముల విషయంలో అత్యుత్తమ ప్రామాణికమని, ఆ ఆర్ఎస్ఆర్ ప్రకారం కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని 156-1-బి, 154 సర్వే నెంబర్లలో భూమి ఎవరి పేర్లు చూపటం లేదని, మరి తహసీల్దార్ ఏ విధంగా పట్టా భూమని అన్నారని ప్రశ్నించారు. అది ప్రభుత్వ భూమి అయితే ఆక్రమణదారుల నుండి రికవరీ చేయాలని, లేక పట్టా భూమా అని తమకు ఆధారాలు చూపాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద వైసీపీ నాయకులమంతా నిరాహార దీక్ష చేస్తామని స్పష్టం చేశారు. రోడ్డు విస్తరణలో మార్కింగ్ కన్నా అధికంగా తొలగించామంటున్న శివచంద్రారెడ్డి, వారి స్థలం అయితే అదే విధంగా చేస్తారా అని ప్రశ్నించారు. శివచంద్రారెడ్డి పదేపదే రాచమల్లు ఉనికి కోసం ప్రాకులాడుతున్నారంటున్నారని, అసలు ఉనికి కోసం ప్రాకులాడేది ఎవరో ప్రజలకు తెలుసన్నారు. ఈ కార్యక్రమంలో సోములవారిపల్లె వైసీపీ నాయకులు గోటూరు వెంకటేష్, నాయకులు జంగమయ్య తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీ గోమరణాలపై అసత్య ప్రచారం

## టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి



కడప రూరల్ మేజర్ న్యూస్: టీటీడీ గోమరణాలపై అసత్య ప్రచారం, మత విద్వేషాలు రెచ్చగొట్టే కుట్ర చేస్తున్నారని టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి అసత్య ఆరోపణలపై మండి పడ్డారు. ద్వారకానగర్‌లోని ఆయన నివాసంలో ఆదివారం మీడియాతో మాట్లాడుతూ కోటి మంది దేవతలతో సమానంగా భావించే గోమాతలపై కూడా ఆసత్య ప్రచారం చేస్తూ టిటిడి ప్రతిష్టకు భంగం కలిగించేం దుకు కరుణాకర్ రెడ్డి అసత్య ప్రచారం చేస్తున్నారని చెప్పారు. గోశాలలో 100 ఆవులు చనిపోయాయని, కరుణాకర్ రెడ్డి చేసిన ఆరోపణలు పూర్తి అవాస్తవ మని అన్నారు. గడచిన మూడు నెలల్లో వృద్ధాప్యం, వ్యాధుల వల్ల 40 ఆవులు మృత్యువాత పడడం జరిగిందన్నారు. కరుణాకర్ రెడ్డి చూపిన మృతి చెందిన ఆవుల ఫోటోలు ఇక్కడివి కావని ఆయన తేల్చి చెప్పారు. ఆయన నాస్తికుడు అని స్వయంగా ప్రకటించుకున్నది వాస్త వం కాదా అని ప్రశ్నించారు. టీటీడీ చైర్మన్గా పనిచేసిన సమయంలో ప్లాస్మా టీవీ కుంభకోణం, తాళిబొట్ల కుంభకోణం, టికెట్లు అమ్ము కోవడం, డాలర్లు మాయం చేయడం వంటి వాటికి పాల్పడలేదా అని నిలదీశారు. కోవిద్ సమయంలో స్వామివారి ప్రసాదాలను దారి మళ్లించి అపచారానికి పాల్పడిన చరిత్ర ఆయనదే అన్నారు. మత విద్వేషాలు రెచ్చగొడు తున్నందుకు, టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగించే అసత్య ఆరోపణలు చేస్తున్నందుకు వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ బాలుర బిసి హాస్టల్లో ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్సీ





పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల మండల పరిధిలోని నల్లపురెడ్డి పల్లె ప్రభుత్వ బాలుర బీసీ హాస్టల్‌ను ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఆకస్మాత్తుగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి వారు మాట్లాడుతు విద్యార్థులు తమకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి కృతజ్ఞతలు తెలియ జేశారు. విద్యార్థులు ఆడుకునేందుకు వేసవి సెలవుల తర్వాత క్రికెట్ కిట్లను అందజేస్తా మని చెప్పడం జరిగింది. కార్యక్రమంలో విద్యార్థులు హాస్టల్ సిబ్బంది టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# బద్వేల్ పట్టణంలోలో ఫుట్ పెట్రోలింగ్

బద్వేల్ టౌన్ మేజర్ న్యూస్ ఆదివారం సాయంత్రం పట్టణంలోని పలు ప్రధాన రహదారుల్లో అర్బన్ సీఐ రాజగోపాల్, ఎస్ఐ సత్యనారాయణ,పోలీస్ సిబ్బందితో కలిసి ఫుట్ పెట్రోలింగ్ చేపట్టారు, అనంతరం వారు మాట్లాడుతూ రోడ్లపైన వాహనాలు ఎక్కడ పడితే అక్కడ ఆపి ట్రాఫిక్ అంతరాయానికి గురి కాకూడదన్నారు, తోపుడుబండ్లు, ఆటోలు వారికి ట్రాఫిక్ అంతరాయం గురికాకుండా ప్రతి ఒక్కరు కూడా పోలీస్ చట్టాలను అనుసరించి పోవాలని పలు రకాల సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది, రోడ్ల పైన ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలిపి ట్రాఫిక్ అంతరానికి గురైతే తగిన చర్యలు తీసుకుంటామన్నారు, వాహనాలు తోలే ప్రతి ఒక్కరు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు, మొబైల్ మాట్లా డుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం లాంటివి చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటా మన్నారు, మైనర్ పిల్లలు వాహనాలు నడిపితే తల్లిదండ్రులపై చర్యలు తప్పవని అనంతరం పలు రకాలు సలహాలు సూచించారు. కార్యక్రమంలో హెూంగార్డు గురవయ్యతో పాటు పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మతోన్మాదం మానవాళికి క్యాన్సర్

## మత సామరస్యం,పరమత సహనం నేటి ఆవశ్య కత

## రాజ్య సభ మాజీ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి. డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి




వేంపల్లె, మేజర్ న్యూస్: మతోన్మాదం మానవాళికి క్యాన్సర్ లా పట్టుకుందని, దీనిని సమూలంగా నిర్మూలించాల్సిన అవసరం వుందని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. ఆదివారం విజయవాడలో, సిద్ధార్థ ఆడిటోరియంలో మత సామరస్యం పై జరిగిన జాతీయ సదస్సులో తులసి రెడ్డి ఆత్మీయ అతిథిగా పాల్గొన్నారు. మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ 3వేల సంవత్సరాల క్రితం మతాలే లేవన్నారు. క్రీస్తు పూర్వం 800 సంవత్సరాల క్రితం హైందవ మతం, క్రీస్తు పూర్వం 3వందల సంవత్సరాల క్రితం బౌద్ధ మతం, క్రీస్తు శకం 400 సంవత్సరాల క్రితం జైన మతం, క్రీస్తు శకం 600 సంవత్సరాల క్రితం ఇస్లాం మతం,క్రీస్తు శకం 15 వ శతాబ్దం లో సిక్కు మతం,క్రీస్తు 1800లో క్రైస్తవ మతం ఆవిర్భావించాయని తులసిరెడ్డి అన్నారు. మతోన్మాదం దేశ సమైక్యతకు, సమగ్రతకు ప్రమాదకరమని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో హిందూ, ముస్లిం, క్రైస్తవ, సిక్కు ఇలా అన్ని మతాల వారు పాల్గొన్నారని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో బిజెపి,ఆర్ యస్ యస్ పాత్ర ఏ మాత్రం లేదన్నారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు ఇమ్రాన్ ప్రతాప్ ఘడి,సుప్రీం కోర్టు ప్రముఖ న్యాయవాది ప్రశాంత్ భూషణ్, విజయారావు, శ్రీనివాస రావు,అజీజ్ పాసా, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.





# ప్రొద్దుటూరు మున్సిపాలిటీ కంపోస్ట్ యార్డ్ తగలబడిపోతుంది

## ఎగసి పడుతున్న మంటలు ... అధికారులు స్పందించాలి

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: మున్సిపాలిటీ కంపోస్ట్ యార్డ్ తగలబడిపోతుంది. మంటలు ఎగసి పడుతున్నాయి. అధికారులు స్పందించి పెను ప్రమాదం తప్పదని ప్రజలు పేర్కొంటున్నారు. వివరాల్లోకెళితే పట్టణంలోని కొర్రపాడు రోడ్డు లో వున్న మున్సిపల్ కంపోస్ట్ యార్డ్ నందు ఆదివారం తగలబడిపోతుంది. ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలో సేకరించిన చెత్తను నిల్వ ఉంచిన దాదాపు 20 ఎకరాల్లో ఉన్న కంపోస్ట్ యాడ్ మంటల్లో ఆహుతయ్యింది. దీంతో పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడుతున్నాయి. చుట్టుపక్కల గ్రామాలకు పొగ వ్యాపిస్తుండటంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రొద్దుటూరు మున్సిపాలిటీ కంపోస్ట్ యార్డులో పెద్ద ఎత్తున బయోవేస్ట్ వ్యర్థాలు వుండటంతో తగలబడుతున్న కంపోస్ట్ యాడ్లో ఉన్న బయోవేస్ట్ వ్యర్థాల నుంచి వస్తున్న పొగ వల్ల పెద్ద ఎత్తున ప్రమాదం సంభవించే అవకాశాలు వున్నాయి. కాగా యానాధ కాలనీ చుట్టుపక్కల వ్యాపిస్తున్న పొగను తట్టుకోలేక , చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వచ్చిన వారు జెసిబి సాయంతో మంటలు మిగిలిన చెత్తకు వ్యాపించకుండా శ్రమ పడుతున్నారు. కంపోస్ట్ యార్డులో ఉన్న హిటాచి చెడిపోయి నెలలు కావస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రైవేటు వ్యక్తులే నీళ్ల ట్యాంకర్లను తీసుకొచ్చి కంపోస్ట్ యార్డులో మంటలను ఆర్పేయత్నం చేస్తున్నారు. కాగా సమాచారం అందుకున్న మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు. మున్సిపల్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసి ఫైర్ ఇంజన్ సహాయంతో మంటలు ఆర్పే యత్నం చేశారు.



# పుత్తాను పరామర్శించిన ఎమ్మెల్యే మాధవి, శ్రీనివాస రెడ్డి

కడప రూరల్ – మేజర్ న్యూస్ తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహ రెడ్డి మోకాలి శస్త్ర చికిత్స జరిగిన కోలుకుంటున్న తరుణంలో ఆదివారం స్టార్ హాస్పిటల్ హైదరాబాద్‌లో కడప ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రెడ్డెప్పగారి మాధవి రెడ్డి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, జిల్లా అధ్యక్షుడు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి(వాసు), యువనాయకుడు ఆర్ శ్రవణ్ రాజ్ రెడ్డి పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పుత్తా నరసింహా రెడ్డి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# భక్తి శ్రద్ధలతో మట్టల ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు

## కృపా మినిస్ట్రీస్ పాస్టర్ పి.మహేష్



**కడప కల్చరల్, మేజర్‌న్యూస్:** నగరంలోని 48 డివిజన్ కృపా కాలనీలో ఉన్న చర్చి లో న్యూ నేటివ్ కృపా మినిస్ట్రీస్ అధ్యక్షులు పాస్టర్ పి.మహేష్, సిస్టర్ శాంతమ్మల ఆధ్వ ర్యంలో ప్రజల క్షేమార్థం ప్రార్థనలు చేస్తూ ప్రత్యేకంగా మట్టల ఆదివా రాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దైవజనులు పి.మహేష్ మాట్లాడుతూ యేసు క్రీస్తు మరణా నికి ముందు ఓలీవ కొండ దగ్గర నున్న యెరూషలేముకు ప్రవేశిస్తున్న సమయంలో అక్కడి ప్రజలు దారి పొడవునా బట్టలను పరస్తూ కర్జూర మట్టలతో జయము.. జయము అంటూ యేసు క్రీస్తుకు స్వాగతం పలికారన్నారు. ఆయన ఈ లోకంలో జన్మించి దీనత్వాన్ని కనబరచారని, ప్రముఖ్యంగా మన మందరం పరిశుద్ధ గ్రంథాన్ని చేత పట్టి జీవ వాక్యాన్ని అను సరించి ప్రతి ఒక్కరూ క్రీస్తు బోధ నలు పాటించాలని కోరారు. కావున ప్రజలంతా శాంతి సమాధానాలతో ఆధ్యాత్మిక జీవితం అవ లంభించాలని బోధించారు. ఆ మేరకు విశ్వాసులు పెద్ద ఎత్తున కృపా కాలనీ చర్చిలో పాల్గొని యేసు ప్రభువు చల్లని దీవెనలు పొందు కునేందుకు విజయానికి నిదర్శ నంగా కర్జూరపు మట్ట లు, పరిశుద్ధ గ్రంథమును చేత పట్టి ప్రభువుకి మహిమ కలుగును గాక అని కీర్తనలు ఆలపిం చారు. ఈ కార్యక్ర మంలో పి.రవితేజ, శాంతిరాజు, కిరణ్, రోజా, శిరీష, రామంజీనమ్మ, సుగుణమ్మ, రమణమ్మ, మీనా అనేక మంది భక్తులు పాల్గొని ప్రజలందరూ క్షేమంగా ఉండాలని, సకాలంలో వర్షాలు కురవాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

# ఇంటర్ ఫలితాలలో కస్తూరిభా గాంధీ కళాశాల విద్యార్థిని వీరదాసరి మైత్రికి రాష్ట్ర స్థాయి గుర్తింపు



**కలసపాడు మేజర్‌న్యూస్:** కలసపాడు మండలంలోని పుల్లరెడ్డిపల్లి గ్రామానికి చెందిన విద్యార్థిని విరదాసరి మైత్రీ ఇంటర్ (హెచ్.ఈ.సీ) కడప జిల్లాలో ఈ గ్రూప్ లో 897 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి అవార్డుకి కస్తూర్బా గాంధీ బాలికల కళాశాల తరుపున ఏంపికై నందున ప్రిన్సిపల్ శ్రీమతి రెడ్డిజ్యోతి ఆదేశాల మేరకు ఎకనామిక్స్ పిజిటిపి కుమారి వీణ మాధురి పుల్లా రెడ్డిపల్లి గ్రామం లోని విద్యార్థిని ఇంటికి వెళ్లి కళాశాల తరుపున అభినందనలు తెలిపి మిఠాయి తినిపించి వారిని అవార్డు తీసుకొనుటకు విజయవాడ వెళ్ళుటకు ఖర్చులు ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ప్రిన్సిపల్ రెడ్డి జ్యోతి వారికి తెలిపారు. కూలీ పనులు చేసుకుం టూ చదివిస్తున్న మా పాపకి మంచి మార్కులు రావడానికి తోడ్పాటు చేసిన కలసపాడు కస్తూరిబా కళాశాల ప్రిన్సిపాల్‌కు ఉపాధ్యాయ బృందానికి తల్లితండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

# టిపుల్ ఐటీలో వ్యాసరచన పోటీలు



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఇడుపుల పాయ ట్రిపుల్ ఐటీలో విద్యా ర్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ సెల్, జాతీయ సామాజిక సేవా వారి ఆధ్వర్యంలో అట్ట డుగు వర్గాలను ఉద్ధరించడం లో విద్య యొక్క పాత్ర అనే అంశంపై వ్యాస రచన పోటిలు నిర్వహించారు. ఈ వ్యాసరచన పోటిలకు 110 మంది విద్యా ర్థులు హజరైనారు. అంబేద్కర్ జయంతి రోజున వ్యాస రచన పోటిల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరుగుతుందని ట్రిపుల్ ఐటీ ఎస్సీ, ఎస్టీ సెల్ అధ్యక్షుడు డాక్టర్ కళ్యాణ చక్రవర్తి తెలిపారు. ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమార స్వామి గుప్తా, పరిపాలన అధికారి డాక్టర్ రవికుమార్ ఆదేశాలు మేరకు వ్యాస రచన పోటీలు నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జాతీయ సామాజిక సేవ కో ఆర్డినేటర్ డా. దీప్తి, డా. కోనప్ప, అధ్యాపకులు మణికిరణ్, వేమయ్య, మేరీ మాధవి, డా. సువర్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్ధాంతరంగా ఆగిపోయిన మినీమార్కెట్ యార్డ్ పనులు

## అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మినీమార్కెట్ యార్డ్
## కూటమి ప్రభుత్వం పనులు వెంటనే ప్రారంభించాలి – సిపిఐ డిమాండ్



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** కలసపాడు, కాశినాయన, బి. కోడూరు, పోరు మామిళ్ల మండలాల రైతులకు ఉపయోగపడే విధంగా దాదాపు ఆరు ఎకరాలలో మూడు కోట్ల రూపాయలతో మార్కెట్ యార్డ్ పనులు గత ప్రభుత్వం లో ప్రారంభించారు. కాంట్రాక్టర్లకు బిల్లులు సకాలంలో రాకపోవడంతో మార్కెట్ యార్డ్ పనులు అర్ధాంతరంగా ఆగిపోవడం చాలా బాధాకరమని సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్ లు తెలిపారు. శనివారం సీపీఐ పోరుమామిళ్ల మండల సమితి బృందం తో మార్కెట్ యార్డును పరిశీలించి జరిగింది. అనంతరం సిపిఐ నాయ కులు మాట్లాడుతూ వైయస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో పోరుమామిళ్ల మండలంలోని పుల్లివీడు పంచాయతీలో మార్కెట్ యార్డ్ పనులు ప్రారంభించడం జరిగిందని, బిల్లులు మూడు కోట్ల రూపాయల గాను, 60 లక్షల వరకే డబ్బులు వచ్చాయని కాంట్రాక్టర్లు చెప్పడం జరిగిందన్నారు. వాస్తవానికి మార్కెట్ యార్డును పరిశీలిస్తే అందులో కంపచెట్లు దర్శనమిస్తున్నాయన్నారు. మందు బాబులకు, అసాంఘిక కార్యకలాపాలకు మార్కెట్ యార్డ్ నిలయంగా మారిందన్నారు. నాలుగు మండలాల రైతుల చిరకాల ఆకాంక్ష నెరవేరుతున్నదన్న సమయంలో ఎక్కడి పనులు అక్కడే ఆగిపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా రైతులకు మేలు చేస్తాం,రైతు బాధలకు పెద్దకొడుకులా ఉండి ఆపదలో ఆదుకుంటాం అని ప్రగల్బాలు పలుకుతున్న పాలక ప్రభుత్వాలు రైతులకు ఉపయోగపడే పనులు చేయాలన్నారు. రైతుల ప్రభుత్వం, దేశానికి అన్నం పెట్టే రైతన్న కోసమే మా ప్రభుత్వాలు ఉన్నాయని మాటల్లో కాకుండా పనులు ప్రారంభించి చూపాలని వారు కోరారు. అలాగే మార్కెట్ యార్డు పూర్తి అయితే రైతుకు పండిన పంట, ధాన్యం వరి ,సజ్జ, మిరప వంటి తదితర పంటలు పండిన తరువాత ధాన్యం నిలువ ఉంచుకొని గిట్టుబాటు ధర వచ్చిన తర్వాత అమ్ముకుంటే రైతుకు లాభం చేకూరుతుందని వారన్నారు. ఈ విధంగా రైతు పంటలను నిల్వ పెట్టుకోవడానికి మార్కెట్ యార్డ్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. మార్కెట్ యార్డుపై పాలక ప్రభుత్వాలలో ఎలాంటి స్పందన లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం నిద్రమత్తు వీడి కాంట్రాక్టర్లకు బిల్లులు అందించి రైతులకు ఉపయోగపడే మార్కెట్ యార్డును ప్రారంభించాలని పేర్కొన్నారు. లేనిపక్షంలో రైతులతో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యవర్గ సభ్యులు కేశవ, ప్రసాద్, పేరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ వద్దిరాల సుంకులమ్మ తల్లికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసిన కూరం కుటుంబ సభ్యులు

## అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు – ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్న వద్దిరాల సుంకులమ్మ తల్లి దేవాలయం – నలుమూలల నుండి పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు



**జమ్మలమడుగు మేజర్‌న్యూస్:** మైలవరం మండల పరిధిలోని వద్దిరాల గ్రామంలో వెలిసిన అడిగిన వెంటనే వరాలను ఇచ్చే వద్దిరాల సుంకులమ్మ తల్లి దేవాలయం దగ్గర వైశాఖ మాసంలో బహుళపక్షదశమి ( ఆదివారం )రోజున సుంకులమ్మ తల్లికీ ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీ వెంకట సాయి ఫ్యూయల్ ( పెట్రోల్ బంక్ ) ఓనర్ మాజీ సి.ఆర్.పి.ఎఫ్. ఎస్.ఐ కూరం ప్రభాకర్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి వద్దిరాల సుంకలమ్మ అమ్మవారిని దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది. భక్తులకు అర్ధరాత్రి నుంచి దర్శనాన్ని కల్పించారు. విశేష పూజలు అనంతరం అభిషేకాలు చేశారు. అమ్మవారిని ఎంతో చక్కగా పూలతో అలంకరించి భక్తులకు కనువిందు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని వారు మొక్కలు ,కానుకలు చెల్లించుకున్నారు. వివిధ రాష్ట్రాల నుండి బెంగళూరు ,కర్ణాటక, తెలంగాణ, మహారాష్ట్ర, కడప, కర్నూలు ,అనంతపురం, జమ్మలమడుగు ,ప్రొద్దుటూరు, రాయచూరు, వివిధ సుధూర ప్రాంతాల నుండి అమ్మవారి దర్శనానికి భక్తులు వచ్చి పొట్టేళ్లు, కోళ్లు, మేకపో తులు బలులు ఇచ్చారు.దర్శన కోసం భారీ క్యూ లైన్ లో భక్తులు బారులు తీరారు.భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ నిర్వహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వేలాదిగా భక్తులు తరలి రావడంతో వద్దిరాల గ్రామంలో పండుగ వాతావరణం తలపించింది అమ్మవారికి గండ దీపం నెత్తిన పెట్టుకొని డప్పు, కోలాటం, మంగళ వాయిద్యాలు నడుమ భక్తులు వారి మొక్కలు చెల్లించుకు న్నారు. ఆలయానికి చేరే సమయంలో భక్తు లు పెద్ద ఎత్తున కత్తుల కు నిమ్మకాయలు పెట్టి అమ్మవారి పై ఉన్న భక్తి ని చాటుకున్నారు. ఆల య వర్గాలు తీర్థప్ర సాదాలు అందజేసి ఎం డ తీవ్రత ఉండడంతో శీతల పానీయాలు పంపిణీ చేశారు. భక్తుల కోరికలు తీరుస్తూ ఈ సుంకులమ్మ ఆలయం విరాజిల్లుతున్నది. సకల కాలాలకు భక్తులకు ధైర్యాన్ని ఇచ్చే అభయ హస్తదారిని అని భక్తులు నమ్మకం. భక్తుల అమ్మ వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారని అమ్మవారి ఆలయ ప్రధాన అర్చకులు రాజు తెలిపారు.

# తిరుపతిలో 17వ ఏఐవైఎఫ్ జాతీయ మహాసభల కరపత్రాలు విడుదల



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** కడప నగరం లోని వెంకట సాయి ఇన్స్టిట్యూట్ నందు నిరుద్యోగులతో ఏఐవైఎఫ్ జాతీయ మహాసభలకు సంబందించిన కరపత్రాలు విడుదల చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ మోడీ 2014 ఎన్నికల ముందు నిరుద్యో గులకు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు విడుదల చేసి 10 ఏళ్లలో నిరు ద్యోగమే లేకుండా చేస్తానని అబద్ధపు మాటలు చెప్పి ప్రధానిగా ఎన్నికై 11 ఏళ్ళు అవుతున్న ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని పైగా నిరుద్యో గులను నిలువున్న ముంచారని ఆయన మండిపడ్డారు. ఇటు రాష్ట్ర ప్రభుత్వం మేం అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ విడుదల చేస్తాం, ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేస్తాం,స్కిల్ ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి యువతకు నైపుణ్య శిక్షణను ఇచ్చి వారిని చైతన్యవంతులుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ మీ ద రోజుకో మాట మాట్లాడుతూ మాటలతో కాలయాపన చేస్తున్నారని, అదేవిధంగా వాలంటీర్ల కు రూ.10000 గౌరవ వేతనం ఇస్తామని హా మీ ఇచ్చి రెండు ఉగా దులు పోయిన వారి పై న కనీసం నోరు మెదపడం లేదని, కానిస్టేబుల్ అభ్యర్థులు ఈవెంట్స్ పూర్తి చేసుకుని మెయిన్ ఎగ్జామ్స్ కోసం పడిగాపులు కాస్తున్నారని అదే విధంగా సచివాలయాల్లో వేల సంఖ్యలో ఉద్యోగాలు ఖాళీ ఉన్నాయని వీటన్నిటిని భర్తీ చేయకుండా నిరుద్యోగ యువతను రాష్ట్ర ప్రభుత్వం గాలికి వదిలేసిందని ఆయన పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరును ఎండ కట్టే విధంగా నిరుద్యోగ సమస్యలపై యువత హక్కులపై పోరాడేందుకు మే 15 నుండి 18 వరకు అఖిల భారత యువజన సమాఖ్య జాతీయ మహాసభలు విజయవంతం చేయాలని కోరారు.